# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 14 సంచిక : 335 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 23-11-2025 పేజీలు : 12 వెల రూ.3/




## సత్యసాయి ఆశీస్సులతో అగ్రస్థానానికి భారత్

- సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి
- సాయి సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్

**పుట్టపర్తి,నవంబర్ 22 :** సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని

మిగతా2లో...

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

- సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం
- పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము



**పుట్టపర్తి,నవంబర్ 22 :** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి

మిగతా2లో...

## పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 22:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పా టు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగి ంచారు. ఉద్యమానికి కవులు,

మిగతా2లో...

## తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

- ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు




## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

- రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ



**హైదరాబాద్,నవంబర్ 22 :** హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసిం ది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి

మిగతా2లో...


## ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

- హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం
- ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్




**ఇంఫాల్,నవంబర్ 22:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యా లు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని,

మిగతా2లో...



## దేశ అభివృద్ధిలో మైలురాయి

- కొత్త లేబర్‌కోడ్‌పై చంద్రబాబు వ్యాఖ్య

**అమరావతి, 22 :** కొత్త లేబర్ కోడ్స్.. భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా

మిగతా2లో...

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ




**హైదరాబాద్,నవంబర్ 22:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచా యతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్ల ను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు

మిగతా2లో...

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

- ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా
- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన



**హైదరాబాద్,నవంబర్ 22 :** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరా బాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్ మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు.

మిగతా2లో...

## 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

- 5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర
- ప్రభుత్వ తీరును తప్పపట్టిన హరీష్ రావు



**హైదరాబాద్,నవంబర్ 22 :** పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.

మిగతా2లో...

## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

- వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్
- గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి



# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు.

# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

**హైదరాబాద్,నవంబర్ 22 :** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు.

# రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ము÷-మకు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

# 9 మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

**హైదరాబాద్, నవంబర్ 22 :**తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇది లా ఉండ గా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికా రులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధి కారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# పోలీసుల విచారణలో సహకరించని రవి

## విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

## మూడోరోజు ముగిసిన విచారణ




**హైదరాబాద్, నవంబర్ 22 :**సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

(మొదటి పేజీ తరువాయి)

బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాదిమంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

# సత్యసాయి ఆశిస్సులతో అగ్రస్థానానికి భారత్

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుదైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

# తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 22 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ – డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ – ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం –దేవి ప్రసన్న, భువనగిరి – బీర్ల ఐలయ్య, గద్వాల – రాజీవ్ రెడ్డి, హన్మకొండ – ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ – సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల – నందయ్య, జనగాం – ధన్వంతి, జయశంకర్ – భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి – మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పోరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

(మొదటి పేజీ తరువాయి)

హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువు లేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూ డదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్య్ర పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామాజ్యంలో రవి అస్తమించదు. కానీ ఇండియాలో వారి సూర్యు డు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం.

# దేశ అభివృద్ధిలో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని, వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం, హక్కలకు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగుణంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది.

## నంద్యాల 4వ వార్డు కాళి కాంబ గుడి,జండా చెట్టు గల సందులో కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలి ఎస్ డి పి ఐ.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక 4వ వార్డు కాళి కాంబ గుడి,జండా చెట్టు నందు లోపల గల సందులో కరెంటు స్తంభం లేకపోవడం వలన కర్ర సహాయంతో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది,దాని స్థానంలో కొత్త కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలనీ ఎస్ డి పి ఐ పార్టీ తరుపున మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్బంగా నంద్యాల ఆత్మకూర్ బస్టాండ్ సంత గేట్ కరెంట్ ఆఫీస్ నందు యస్డిపిఐ ఎస్ డి పి ఐ 4వ వార్డు బ్రాంచ్ నాయకులు నంద్యాల ఎ ఈ బి.నాగరాజు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది . ఎ ఈ స్పందించి అక్కడ కరెంట్ స్తంభం వేయడానికి సౌకర్యం లేదు ఇనుప ఆంగ్లర్ వేసి దాని సహాయంతో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల 4వ వార్డు ఎస్ డి పి ఐ పార్టీ బ్రాంచ్ నాయకులు జమీర్ ఖాన్,సల్మాన్ ఖాన్,షేక్ అలీం,షేక్ సద్దాం,షేక్ ఇబ్రహీం,మొహమ్మద్ అలీ,పాన్ పట్టి సద్దాం పాల్గొన్నారు.

## మార్కెట్ ప్రసాద్ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర దర్శనం.

-ఆధ్యాత్మికతతో పాటు ఆత్మీయ కలయికలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



నంద్యాల ప్రముఖ సామాజిక నేత మార్కెట్ ప్రసాద్ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని దర్శించి, శ్రీకాళహస్తీశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం నందమూరి కుటుంబ సభ్యులు, నందమూరి రామకృష్ణ తో గౌరవపూర్వకంగా సన్నిహితంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పరస్పర ఆప్యాయతను పంచుకుంటూ సామాజిక అంశాలపై చర్చించారు.తదుపరి శ్రీకాళహస్తి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ రంగినేని చెంచయ్య నాయుడు తో స్నేహపూర్వకంగా కలిసిన మార్కెట్ ప్రసాద్, రైతు సంక్షేమం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ వ్యవస్థలో అభివృద్ధి చర్యలపై విశదంగా మంతనాలు జరిపారు. రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలపై చర్చించగా, భవిష్యత్తులో పరస్పర సహకారంతో కార్యక్రమాలు చేపట్టేందుకు అంగీకారం వ్యక్తమైంది.ఈ పర్యటన ఆధ్యాత్మికతతో పాటు సామాజిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి దోహదపడే విధంగా సాగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ పాఠశాల చిన్నరులచే గ్రీన్ కలర్ ఆక్టివిటి.







పల్లె వెలుగు నంద్యాల.

బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ పాఠశాల నందు ఈ రోజు గ్రీన్ కలర్ ఆక్టివిటి నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు ధరించి, వివిధ రకాల పండ్లు, కూరగాయలు మరియు బొమ్మలు తెచ్చి అలంకరించారు. ద్రాక్ష, మిరప, బెండకాయ మాస్కులు అలంకరించుకున్నారు. చిన్నారులు నీలి రంగు మరియు పసుపుపచ్చ రంగు కలిపి ఆకు పచ్చ రంగు తయారు చేశారు. ప్రకృతిలో ఎక్కడ చూసినా పచ్చదనమే కనిపిస్తుంది. రామచిలుకలు, సీతాకోక చిలుకలు, కూరగాయలు, పండ్లు, పచ్చిక బయల్లు (గార్డెన్), చెట్లు, గాజులు ఎలా ఎన్నో ఆకుపచ్చ రంగులో ఉంటాయని చిన్నారులు తెలుసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ రవీంద్ర నాథ్, మరియు ప్రిన్సిపాల్ మాధవీ లత మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు ఎదుగుదలకు, నిలకడకు గుర్తు అని తెలిపారు. అరోగ్యపరంగ ఆకు పచ్చ రంగు ఎంతో మేలు చేస్తుంది. ఆకు పచ్చ రంగు నుండి వచ్చే కాంతికిరణాలు కళ్ళకు చలువ చేస్తాయి అని తెలిపారు. ఈ రంగు ఎన్నో రకాల వ్యాధులను అరికడుతుందని అన్నారు. ఆకుపచ్చ రంగు హృదయ చక్రాన్ని సూచిస్తుందని, ఈ రంగు తేజేశ్చక్రం ఉన్నవారిలో విజ్ఞాన ఆసక్తి ఉంటుందని అన్నారు. అభివృద్ధి గడించాలనే ఆశతో ముందుకు సాగుతారు అని తెలిపారు. మన పర్యావరణాన్ని కాపాడే శక్తి కూడా ఆకుపచ్చ రంగుకు ఉంటుందని మన ప్రకృతే మనకు చెబుతుందని తెలిపారు . అందుకే ఈ రోజు చిన్నారులకు చేటన్లు నాటి వాటిని సంరక్షించడం తెలియాలని చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ రంగు యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.

## జాతీయ డ్రాగన్ బోట్ పోటీలకు ఏపీ జట్టు పయనం

- నాందేడ్ వేదికగా 12వ జాతీయ సీనియర్ ఛాంపియన్‌షిప్
- పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న క్రీడాకారులు
- అభినందించి సాగనంపిన అసోసియేషన్ నేతలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

మహారాష్ట్రలోని నాందేడ్ వేదికగా జరగనున్న 12వ జాతీయ స్థాయి సీనియర్ డ్రాగన్ బోట్ పోటీల్లో సత్తా చాటేందుకు ఆంధ్రప్రదేశ్ జట్టు సిద్ధమైంది. ఈ నెల 24 నుంచి 27 వరకు జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల కోసం ఎంపికైన రాష్ట్ర క్రీడాకారులు శనివారం కర్నూలు రైల్వే స్టేషన్ నుంచి ఉత్సాహంగా బయలుదేరారు.ఈ కార్యక్రమానికి ఏపీ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రీడాకారులను అభినందించి సాగనంపిన అనంతరం వారు మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ఏపీ జెండా రెపరెపలాడాలని, క్రీడాకారులంతా పట్టుదలతో ఆడి విజేతలుగా తిరిగిరావాలని ఆకాంక్షించారు. ఈసారి జాతీయ పోటీల్లో ఏపీ జట్టు 'మిక్స్ విభాగం'లో తలపడుతున్నట్లు వారు వెల్లడించారు. జట్టు వివరాలు ఇలా.. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుండి ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటున్నారు. అనంతపురం: టి.ధోని, రాయ లిఖిత చౌదరి, కె.మోహిత్ రావ్, డి.ఆసిఫా నాజ్. కర్నూలు:



కమ్మరి శేఖర్, చెంచు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ. నంద్యాల: హరిజన రామచంద్రుడు. ప్రకాశం: ఎన్.శివాజీ, పి.మోహన లక్ష్మీ ప్రియాంక.

## పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించండి

-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..

నవంబర్ 23 వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై శనివారం జిల్లా అధికారులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ నవంబర్ 23 వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినందున జిల్లాలో, అన్ని మండలాల్లో జయంతి వేడుకలు నిర్వహించాలని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సత్య సాయి బాబా బోధనలు, సేవా తత్వం, మానవత్వపు విలువలు యువతకు ప్రేరణ గా ఉంటాయని, అందువల్ల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.టెలీ కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, సత్యసాయి సేవా సమితి కర్నూలు కన్వీనర్ అశోక్ కుమార్,జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు ..

## చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించకుండా

-మోసం చేస్తున్న పాలక ప్రభుత్వాలు,,,,

ఏఐటీయూసీ, ఐఎఫ్టియు,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 23







వైసిపి,టిడిపి అధికారంలో ఉన్న సందర్భంలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పని చేస్తూ అనారోగ్యాలతో మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడంలో వైసిపి, టిడిపి పార్టీలు మోసం చేశాయని లిసిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) జిల్లా నాయకులు రాజు తెలిపారు.

శనివారం రోజున కార్మిక కుటుంబ సభ్యుల నిరాహార దీక్షలు 6,వ రోజుకు చేరుకున్న సందర్భంగా మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటి మంత్రి నారా లోకేష్ కు పోస్ట్ కార్డు ద్వారా విన్నపం చేయడం జరిగిందని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో ఏండ్లు తరబడి పని చేస్తూ,కరోనా మహమ్మారి లాంటి విపత్తులో సైతం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన కార్మికులు దురదృష్టవశాత్తు 13 మంది కార్మికులు మరణించడం జరిగిందని, అలా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఆ మున్సిపాలిటీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే అధికారం జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఉన్న ఐదేళ్ల కాలంలో అంటే వైసిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఉండగా ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో కూడా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఉన్నారని ఈ ఐదేళ్లు కాలంలో చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించడంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి సంవత్సరాల కొద్ది కాలాన్ని వృధా చేసి కార్మిక కుటుంబ సభ్యులను రోడ్డుపాలు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, ఆశా వర్కర్లు తదితర కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెలకు మరియు నిరాహార దీక్షల శిబిరాలకు పరిగెత్తుకుంటూ వెళ్లి మద్దతిచ్చి మాట్లాడిన జయ నాగేశ్వర్ రెడ్డి,నేడు అధికారంలో మరియు అందుబాటులో ఉండి కూడా చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులు చేపట్టిన నిరాహార దీక్షల శిబిరానికి వచ్చి కార్మికల కుటుంబ సభ్యులను పరామర్శించే తీరిక లేదా అనీ కార్మికుల కుటుంబ సభ్యులు వాపోయారు.జయ నాగేశ్వర్ రెడ్డి వ్యవహారం ఎట్లుంది అంటే ఏరు దాటే ముందు ఓడు మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన చందంగా ఉందని వారు తెలిపారు.

కార్మికుల ఓట్లు ద్వారా గద్దెకెక్కిన శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి స్పందించి చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు తెలిపారు.

కాబట్టి చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులు సర్వం కోల్పోయారని కాబట్టి వారు కుటుంబ సభ్యులకు తక్షణమే ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు వచ్చే విధంగా చూడాలని లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉద్దీక్తంగా చేస్తామని వారిచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప,శివ, భీమన్న గౌడ్, రాజు, విక్రం, కిరణ్, ప్రతాప్,సల్మాన్, ఫకీర్ సాబ్, ఆరిఫ్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు

## శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప భక్తులు

దొర్నిపాడు నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్:

దొర్నిపాడు గ్రామానికి చెందిన సుమారు 30 మంది అయ్యప్ప భక్తులు శనివారం శబరిమలై లో కొలువుతీరిన అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు, అయ్యప్ప మాల ధరించి 41 రోజులు భక్తిశ్రద్ధలతో అయ్యప్పని కొలుస్తూ పూజలు చేసి అయ్యప్పను కనులారా చూసి దర్శించేందుకు బయలుదేరి వెళ్లారు గురు స్వాములు చెప్పిన విధంగా నియమాలను పాటిస్తూ పూజలు చేస్తూ అనుదినం చన్నీటి స్నానం చేసి,కటిక నేలపై పరుండి ఒంటి పూటభోజనంతో నియమనిష్టలు కలిగి పూజలు చేసి అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరి వెళుతున్నట్లు గురు స్వాములు తెలిపారు



## సజావుగా ఉపాధ్యాయుల క్లస్టర్ మీటింగ్



**పాణ్యం నవంబర్ 22 పల్లె వెలుగు :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల మూడవ శనివారం అన్ని ప్రభుత్వ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారీగా తరగతులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఇతర హై స్కూల్ ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయులు క్లస్టర్ పరిధి లో గల 236 మంది ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థి చక్కటి విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించేలా కృషిచేసి వారు అభ్యసించే స్కూల్ కి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మండల విద్యాధికారులు కోటయ్య,సుబ్రహ్మణ్యం అన్నారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అమలు చేస్తున్న నూతన విధానాలను వారు చర్చించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి.




**ఏఐటీయూసీ హెచ్చరిక.**
**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన కార్పొరేట్లకు యాజమాన్యాలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని ఏఐటిసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఏఐటీసీ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నంద్యాల పట్టణంలో ఆజాద్ సెంటర్ నందు భువన శ్రీనివాసులు అధ్యక్షతన నిరసన ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సుంకయ్య మాట్లాడుతూ నేటి నుండి అమల్లోకి వచ్చినకార్మికులకు తీవ్ర నష్టం కల్పించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్లు నేడు అమల్లోకి వచ్చాయి. వీటిలో కోడ్ ఆన్ వేజెస్ (2019), ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ (2020), కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ(2020), ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండీషన్స్ కోడ్(2020) ఉన్నాయి. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీటిని తీసుకొచ్చింది. ఈ లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం గత ఆ ఐదు సంవత్సరాల నుంచి అలుపెరిగిన పోరాటాలు సాగిస్తున్న, కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి నాలుగు లేబర్ కోడ్లను అమలులోనికి తీసుకురావడం సరైనది కాదని , దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు . ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్పొరేట్ యాజమాన్యాలు చెప్పింది వేదం కానున్నదని తెలిపారు. కార్మిక సంస్కరణల పేరుతో కార్మిక హక్కులపై కోతపడుతుందని, మహిళా కార్మికులను నైట్ షిఫ్ట్ లు పని చేయించడం వల్ల వారికి భద్రత కరువు అవుతుందని అన్నారు. పని గంటల పెంపు వల్ల ఇండస్ట్రీలలో కర్మాగారంలో పనిచేసే కార్మికులు తీవ్ర అలసటకు గురై, అనారోగ్యానికి గురి అవుతారని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలువైతే కార్మికుల జీవితాలు, జీవనోపాధి ని చంపేయడమే అవుతుందని, కార్పొరేట్లు, పెట్టుబడిదారుల చేతుల్లోకి కార్మిక వ్యవస్థ వెళుతుందని తెలిపారు . అందుకని ఈ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు .కార్మికులు కార్పొరేట్ సంస్థలకు యాజమానానికి బానిసలుగా ఉండాల్సిన పరిస్థితి వస్తుందని రోజుకు 13 గంటలు పని చేసే దుర్మార్గమైనటువంటి చట్టాలు రావడం సమ్మె చేసే హక్కు లేకుండా వేతనాలు పెంచే అడిగే హక్కు లేకుండా యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా కార్మికులు కోట్లాదిమంది కార్మిక చట్టాలకు దూరమవుతారని, ఇలాంటి దుర్మార్గ కార్మికులను నిర్బంధించి అన్నివేసి హింసించి బానిస వ్యవస్థను పునరుద్ధరణ చేసేటువంటి ఇలాంటి చట్టాలను రూపుమాపేందుకు కార్మికులు చెమటోడ్చి పని చేసే శ్రమజీవులు ఇలాంటి కేంద్ర ప్రభుత్వ కార్మిక ద్రోహులను తరిమికొట్టే సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఓబులేసు, నంద్యాల మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రతాపు, రంజిత్, శివరాముడు, మస్తాన్ మరియు మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సుశీలమ్మ, ఒంటెద్దు బండ్ల వర్కర్స్ యూనియన్ నాయకుడు ఏలియా, అన్వర్ ఆటో యూనియన్ నాయకులు రమేష్, పవన్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించండి.

నవంబర్ 24 నుంచి మీకోసం రైతన్న.
జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి




గణియా.పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో శ్రీ సత్యసాయి సేవా సంఘాల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించిన ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని, భక్తి, సేవామయ వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో భక్తి, సేవా భావనలు మరింత పెంపొందించేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం, మండల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రతి అంశాన్ని నాణ్యంగా అమలు చేయాలన్నారు.

**"మీకోసం రైతన్న"**

రైతుల అభ్యున్నతికి దోహదపడే మీకోసం రైతన్న కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి కీలక అంశాలపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అనుబంధ రంగాల అధికారులతో పాటు గ్రామ సచివాలయ సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, రోజుకు కనీసం 30 మంది రైతులను ప్రత్యక్షంగా కలిసి చైతన్యవంతులను చేయాలన్నారు. రైతులను కలిసినప్పుడు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడంతో పాటు, ప్రస్తుత పాటించాల్సిన పంటల పద్ధతులు, అగ్రిటెక్ వినియోగం, ప్రభుత్వ పథకాల వివరాలను వివరించాలని ఆదేశించారు. రైతుసేవా కేంద్రాల ఆధ్వర్యంలో ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల వివరాలు, సాంకేతిక వనరులు తెలియజేసి, వారి సమస్యలకు తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. "జిల్లాలో జరుగుతున్న శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు, మీకోసం రైతన్న వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో ఆధ్యాత్మికతతోపాటు అభివృద్ధి దిశగా మార్పుని తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలంతా, అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు వచ్చి ఈ ఉత్సవాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను అమలు చేయకపోతే పతనం తప్పదు.

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ?
సిఐటియు నేతల హెచ్చరిక.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో ప్రజలను కార్మికులను పూర్తిగా విస్మరించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదింపు చేసి కార్మికులను నయా బానిసలుగా చేయడాన్ని సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, నేటి నుండి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని నోటిపై చేయడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీచౌక్ సెంటర్లో నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కేం మహమ్మద్ గౌస్ పి వెంకటలింగంలో వీరితో పాటు సిఐటియు పట్టణ కోశాధికారి సుబ్బారావు,నాయకులు జైలాన్, రాణా, హుసేని,వెంకట్రావు, మునాఫ్, శ్రీను, సత్యం, నాగేంద్ర, బుజ్జి లతో పాటు మరో 30 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు కే. మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా




కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వెంకట లింగం లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో కార్మికులను నయా బానిసలుగా చేయడమే ధ్యేయంగా పెట్టుకుని నాలుగు లేబర్ కోట్లుగా కుదింపు చేసి బీహార్ ఎన్నికల ముగిసిన అనంతరం వెంటనే బిజెపి కపట కపట బుద్ధిని బయటపెట్టి నేటి నుండి అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు నోటిపై పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తన ఆప్త మిత్రులైన అంబానీ అదానిలాను లక్షల కోట్లకు అధిపతులుగా చేయాలని జయంతో కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా వేతనాలను పెంచకుండా ఇచ్చిందే తీసుకోవాలి సమ్మె చేసే హక్కు లేదని అన్నారు. యూనియన్ పెట్టుకోవాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చే విధంగా లేనిపోని షరతులను పెట్టి కార్మికులను కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్మికుల ను నయా బానిసలుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సీఐటీయూగా విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా మహాసభలలో చర్చించి దేశవ్యాప్తంగా ఉన్న 40 కోట్ల మందికి పైగా కార్మికులను ఉద్యోగులను అందరిని ఏకం చేసి పోరాటాన్ని ఉదృతం చేస్తామని అన్నారు . ఎక్కడ ఏ రాష్ట్రంలోనూ అమలు కాకున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోడీ చెప్పిందే తడవుగా 13 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అదే విధంగా 13 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదని అన్నారు . దేశంలో రోజురోజుకు మహిళలకు రక్షణ లేకుండా ఉంటే మహిళలను కూడా రాత్రిపూట పని చేయించాలని నిబంధనను పెట్టడం దుర్మార్గమని ఇప్పటికైనా మోడీ కూటమి ప్రభుత్వాలు కార్మికులను విస్మరించి, కార్మికుల కుటుంబాలను నాశనం చేసే విధానాలను మానుకోవాలని, లేకుంటే దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు కార్మికులు, ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రామస్థాయి నుండి ఘనంగా నిర్వహించాలి.

**-రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య**
**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి నవంబర్ 22**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ల పెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ..... అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన భారత రత్న బాబా సాహెబ్ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యంగాన్ని గ్రామ స్థాయి నుండి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపాలన్నారు. ప్రపంచ జ్ఞాని.భారత రత్న ,ఆధునిక భారత రాజ్యాంగ పితా మహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు , విగ్రహాలకు గ్రామంలో ల్లో మండలంలో జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా పూలమాలలు వేసి



ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరపాలని మల్లయ్య కోరారు.

ప్రతిభా పాటవ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

ఈనెల 24న చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు మండలాల స్థాయి ఉచిత ప్రతిభా పాటవా పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని లిరాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యలి కోరారు.

అంశములు :

వ్యాచారచనఅంబేద్కర్ సాధించినవిజయాలు. అనే అంశంపై ఉండును

, ఉపన్యాసం భారత రాజ్యాంగం ఆవశ్యక పై ఉండును పాటలు దేశభక్తి గేయాలు అనే అంశాలపై చిట్యాల హైస్కూల్లో నిర్వహించబడును ఇందులో పాల్గొను విద్యార్థులు 8 9 10 తరగతి వారికి ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించిన జాబితాను తీసుకో రావాలని వారు ఆ లిస్టులో ఉన్న పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. విజేతలకు బహుమతులు రాజ్యాంగ దినోత్సవం 26న సభలో ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ ఎంఆర్పిఎస్ మండల నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు భద్రత కల్పించండి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 22 :**

సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. బండి ఆత్మకూరు మండలం విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, ఎంఆర్సి సిబ్బంది, ఎం ఐ ఎస్,డిటిపి అకౌంటెంట్, సిఆర్ఎంటిఎస్, మెసెంజర్, కేజీవీపులో పనిచేసిన సిబ్బంది తోపాటు పి టి ఏ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఈనెల 24న నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకరోజు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నామని ఈ సందర్భంగా అందరూ రాష్ట్ర కాంట్రాక్టింగ్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరూ క్యాజువల్ లీవ్ లో ఉంటూ సమగ్ర శిక్షణలో పనిచేయుచున్న అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మినిమం టైం స్కేలు అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసును 62 కు పెంచాలని, గతంలో జరిగిన సమ్మె ఒప్పందాలను పూర్తిగా అమలు చేయాలని పేర్కొన్నారు. సమగ్ర శిక్షణలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని తెలియజేస్తూ శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు అజమతుల్లా, మండల అధ్యక్షులు అనురాధ ఆధ్వర్యంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బంది మండల విద్యాశాఖాధికారి యశోదకు శనివారం వినతిపత్రం సమర్పించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు పల్లె వెలుగు క్రైమ్**



ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## సమగ్ర శిక్ష అందిస్తున్నా హిందూ యంగ్ వరల్డ్.

**రుద్రవరం.పల్లె వెలుగు :**



రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిరోజూ ది హిందూ పత్రికను ఆసక్తిగా చదువుతున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో టీచర్ల పర్యవేక్షణలో విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించడం, సమకాలీన అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. విజయవాడ స్టేట్ ఆఫీసు సమగ్ర శిక్ష వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పేపర్ రీడింగ్ ద్వారా విద్యార్థులు ప్రస్తుత వ్యవహారాలపై అవగాహనపదజ్ఞానం, భాషా నైపుణ్యంవిశ్లేషణా సామర్థ్యం

పోటీ పరీక్షలకు అవసరమైన జ్ఞానంఅందు కుంటున్నారు.ఉపాధ్యాయుల పర్యవేక్షణలో రిమెయిన్స్ ఆఫ్ ది న్యూస్, ఎడిటోరియల్స్, ఎడ్యుకేషన్ పేజీలు వంటి విభాగాలను విద్యార్థులు ఆసక్తిగా చదివి, వాటిపై చర్చలు కూడా నిర్వహిస్తున్నారు. ఇది వారి అలవాట్లను మెరుగుపరచి, విద్యను మరింత బలోపేతం చేస్తోంది.ఈ మంచి ప్రయత్నం మా ఉపాధ్యాయ బృందం ద్వారా, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు.

## ఓంకారం లో విద్యా సంస్థల నేత రామకృష్ణారెడ్డి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 22 :**



నంద్యాల రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి రామకృష్ణారెడ్డి శనివారం మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకము అమ్మవారికి నిర్వహించిన కుంకుమార్చన, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి ధర్మకర్తల సభ్యులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్,అర్చకులు చక్రపాణి శర్మ,వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి దేవస్థానం ఆవరణ యందు భక్తులు క్యూ లైన్ కు సంబంధించి రేకుల షెడ్లను నిర్మించారని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తెలిపారు.

# తల్లిలాంటి ప్రేమను అంగన్వాడీ కేంద్రాలు అందించాలి.

అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.

తాజా కాయగూరలు, విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలి.

అంగన్వాడీ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తల్లిలాంటి ప్రేమను అందజేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అపార్ ఐడి, అభా ఐడి, ప్రీస్కూల్ అటెండెన్స్ తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో ఎక్కువ శాతం విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ఈ అంశాన్ని బట్టి ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నో వేల కోట్ల రూపాయలతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉండాలని, అంతేకుండా పరిసరాలతో పాటు టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు తాజా కాయగూరలతో పాటు వారి వయస్సును బట్టి విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని, వాటి ద్వారా పిల్లలు ఉత్సాహవంతులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. టీనేజ్ గర్భాలకు సంబంధించి బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డలో ఎక్కువ శాతం కేసులు నమోదు అవుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సిడిపిఓలను కలెక్టర్ ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా 6 నెలల నుండి 3 సం.లు, 3 సం.ల నుండి 6 సం.ల వయస్సు ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారు అనే వివరాలను సోమవారం సాయంత్రం నాటికి అందజేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను కలెక్టర్ ఆదేశించారు. సదరు డేటాను అనుసరించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించడం జరుగుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు పునరావృతం జరిగిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందోని సిడిపిఓలు, సూపర్వైజర్లను కలెక్టర్ హెచ్చరించారు.

అనంతరం సఖి వన్ స్టాప్ సెంటర్, మిషన్ వాత్సల్య, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలు తదితర అంశాలపై కులకుశంగా చర్చించారు. అదే విధంగా దత్తత ప్రక్రియకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.తల్లిలాంటి ప్రేమను అంగన్వాడీ కేంద్రాలు అందించాలి.

అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశు భ్రంగా ఉండాలి.తాజా కాయగూరలు, విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలి.

అంగన్వాడీ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తల్లిలాంటి ప్రేమను అందజేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అపార్ ఐడి, అభా ఐడి, ప్రీస్కూల్ అటెండెన్స్ తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో ఎక్కువ శాతం విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ఈ అంశాన్ని బట్టి ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నో వేల కోట్ల రూపాయలతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉండాలని, అంతేకుండా పరిసరాలతో పాటు టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు తాజా కాయగూరలతో పాటు వారి వయస్సును బట్టి విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని, వాటి ద్వారా పిల్లలు ఉత్సాహవంతులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. టీనేజ్ గర్భాలకు సంబంధించి బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డలో ఎక్కువ శాతం కేసులు నమోదు అవుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సిడిపిఓలను కలెక్టర్ ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా 6 నెలల నుండి 3 సం.లు, 3 సం.ల నుండి 6 సం.ల వయస్సు ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారు అనే వివరాలను సోమవారం సాయంత్రం నాటికి అందజేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను కలెక్టర్ ఆదేశించారు. సదరు డేటాను అనుసరించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించడం జరుగుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు పునరావృతం జరిగిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందోని సిడిపిఓలు, సూపర్వైజర్లను కలెక్టర్ హెచ్చరించారు.

అనంతరం సఖి వన్ స్టాప్ సెంటర్, మిషన్ వాత్సల్య, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలు తదితర అంశాలపై కులకుశంగా చర్చించారు. అదే విధంగా దత్తత ప్రక్రియకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## రబీ సాగు పై రైతులకు అవగాహన సదస్సు.

**రుద్రవరం.పల్లె వెలుగు :**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామం లో కృషి విజ్ఞాన కేంద్రం, యాగంటిపల్లె శాస్త్రవేత్తలు మరియు జిల్లా వనరుల కేంద్రం అధికారులు సంయుక్తంగా మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యం లో రైతులకు రబీ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.సుధాకర్ మాట్లాడుతూ రైతుకు ఒకే పంటగా మొక్కజొన్న సాగు చేయకుండా పంట మార్పిడి చేయడం వలన భూమి నుంచి వచ్చే కొన్ని రకాల తెగుళ్లను నివారించ వీలవుతుంది మేలైన రకాలను ఎంపిక చేసుకొని సాగు చేయడం వలన అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని అదే విధంగా రబీ సీజన్ లో మొక్కజొన్న కి ప్రత్యామ్నాయంగా మినుము మరియు ఆముదాలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు .కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.బాలరాజు మాట్లాడుతూ మినుము పంటలో వచ్చే ఎండు తెగులును నివారించడం కోసం 90 కేజీల మాగిన పశువుల ఎరువులో 1 లేదా 2 కేజీల సూడోమోనాస్ మరియు ట్రైకోడెర్మా విరిడి కలిపి దుక్కిలో చల్లుకున్నట్లయితే ఎండు తెగులును నివారించడం వీలవుతుందని అదేవిధంగా వరిలో విత్తన శుద్ధి కోసం కేజీ విత్తనానికి 8-10 గ్రాముల సూడోమొనాస్ కలిపి విత్తనం చల్లుకున్నట్లయితే నారుమడిలో అగ్గి తెగులును నివారించుకోవచ్చని తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన మినుము, జొన్న మరియు కంది పైర్లపై సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన పెట్టుబడులు తగ్గి భూమి నిస్సారం కాకుండా అధిక రసాయన ఎరువులు వాడవలసిన అవసరం లేకుండా వ్యవసాయ అధికారుల సూచన ప్రకారం ఎరువుల మోతాదు పాటిస్తూ వాయు కాలుష్యం, నీటి కాలుష్యం తగ్గించి అధిక దిగుబడి సాధించవచ్చునని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర రెడ్డి, కెవికె విస్తరణ శాస్త్రవేత్త రవి గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు , ఫహీమ తబస్సుమ్,గ్రామ వ్యవసాయ సహాయకులు రవితేజ, శ్రీకాంత్, దినేష్,ఉమాదేవి, శివకృష్ణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి

**మహానంది, పల్లె వెలుగు :**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని నంద్యాల ఆర్అండ్ బీ డీఈఈ సురేశ్ బాబు తెలిపారు. శనివారం మహానంది మండల పరిధిలో జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం నంద్యాల ఆర్అండ్ బీ డీఈఈ సురేశ్ బాబు మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి కలిసి మండలంలోని పలుచోట్ల రహదారులను పరిశీలించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ప్రమాదకర మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎస్ఐ కోరారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే డీఈఈ రవిచంద్ర, జేఈ మునిస్వామి, మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## డనాపురం కార్తీక పూజల్లో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి

**శ్రీ ఆంజనేయ స్వామి వారిని, హుస్సేనప్ప తాత స్వామి వారిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే.**

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 22**



ఈరోజు ఆదోని నియోజకవర్గం ధనాపురం గ్రామంలో కార్తిక మాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారిని మరియు హుస్సేనప్ప తాత స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## దీక్షకు సంఘీభావం తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే





**ఆదోని జిల్లా ఏర్పాటు కై చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే భూసినే విరుపాక్షి**

**పార్టీల కతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాలి.**

**జిల్లా సాధన ఉద్యమానికి నేను ఎల్లవేళలా అండగా ఉంటా.**

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 22:**

ఈరోజు ఆదోనిలో భీమాస్ కూడలి నందు ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు, మంత్రాలయం,పత్తికొండ,ఆదోని,ఆలూరు నియోజకవర్గలకు మధ్యలో ఆదోని ఉంది కాబట్టి ఆదోని జిల్లాగా చేస్తే 4 నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలానికి కర్నూల్ జిల్లా చాలా దూరం దాదాపు 150 కిలోమీటర్లు అవుతుంది ఆదోని జిల్లా అయితే చాలా దగ్గరవుతుందని అన్నారు.ఆదోని జిల్లా అయితే పక్కన ఉన్న ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ, నియోజకవర్గాలన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయి అన్నారు.ఆదోని జిల్లా అయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం వస్తుంది, పార్టీలకతీతంగా అందరూ పోరాడుతే బాగుంటుందని అన్నారు.

ఇక్కడ నిరాహార దీక్ష చేస్తున్న వారికి నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని, ధర్నా చేయడానికి కూడా వస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,జిల్లా ఉపాధ్యక్షులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బి.వి.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## డి కోటకొండ నుండి కారుమంచి వరకు తారు రోడ్డు ఏర్పాటు చేయాలి






**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 22:**

ఆస్పరి మండలంలోని డి కోటకొండ గ్రామం నుండి కారుమంచి గ్రామం వరకు నూతన తారు రోడ్డు నిర్మించాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలోని డి కోటకొండ మారుమూల ప్రాంతమని అలాంటి గ్రామానికి వెంటనే యుద్ధ ప్రాతిపదికన తారు రోడ్డు నిర్మించాలని, ఆ గ్రామానికి నాలుగు కిలోమీటర్లు వెళ్లాలంటే వాహనదారులకు నరకయాతన పడుతున్నారని అలాగే గర్భిణీ స్త్రీలకు ఏదైనా అత్యవసర చికిత్స కోసం కర్నూలు, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, ప్రాంతాలకు మెరుగైన వైద్యం కోసం వెళ్ళుటకు సరైన రోడ్డు మార్గం లేక ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉందని, అత్యవసర చికిత్స అందే పరిస్థితి కూడా ఆ మారుమూల గ్రామానికి లేదని సరైన రోడ్డు మార్గం లేక దాదాపు 60 సంవత్సరాలు అయినా మారుమూల ప్రాంతమని ఏ ఒక్క నాయకుడు కూడా స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలిపారు, ఏది ఏమైనా ఈ కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆ గ్రామానికి సరైన తారు రోడ్డు నిర్మించి గ్రామస్తులకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రాపర్టీ కేసులు చేధించి రికవరీ చేయాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం**

**పోలీస్ సిబ్బంది కి ప్రశంసా పత్రాలు**

**ఎస్పీ అందజేత**

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్:**





రోడ్డు ప్రమాదాలు , సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీల శాతాలను బాగా పెంచాలని జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

ఈ సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు.

రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధులలో రోడ్డు ప్రమాదాల నివారణ కు పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు రాత్రి వేళలో ఎక్కువ జరుగుతున్నాయన్నారు.

గుంతలు, మలుపులు ఉన్నచోట రోడ్డు ప్రమాదాలు జరగవచ్చు అనే ప్రాంతాలను గుర్తించాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్లకు తగిన మరమ్మతులు చేయించాలన్నారు.

ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే ఓవర్ లోడింగ్ వాహనాలను వెంటనే నిలిపి వేయాలన్నారు.

మద్యం తాగి వాహనం నడుపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం , హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదని ప్రజలకు కౌన్సిలింగ్ చేయాలన్నారు.

మర్డర్ ల కంటే రోడ్డు ప్రమాదాలలోనే మరణాలుఎక్కువగా జరుగుతున్నాయన్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగితే ఎంతో మంది కుటుంబాలు బాగు పడతాయన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

సిసిఎస్ పోలీసులు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ , కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. క్రైమ్ పార్టీ పోలీసులు కూడా బాగా పని చేయాలన్నారు. ఆదివారం పోలీసుస్టేషన్ లలో రౌడీ షీటర్లను బాగా కౌన్సిలింగ్ చేయాలన్నారు.

వయస్సు పై బడిన కొందరు రౌడీ షీటర్లు, రౌడీషీట్ లను తొలగించాలని జిల్లా ఎస్పీ విన్నవించడం జరిగిందన్నారు.

రేపు భారత్ బంద్ ప్రకటించిన సంధర్భంగా పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ ఎన్ కౌంటర్ పై కర్నూలు కలెక్టరేట్ దగ్గర ర్యాలీలో పాల్గొన్న వారి యొక్క పూర్తి వివరాలను సేకరించాలని అడిషనల్ ఎస్పీ కి సూచించారు.

సచివాలయం మహిళా పోలీసులను బందోబస్తు మినహా, స్టేషన్ రికార్డు విధులకు, రిసెప్షన్, అవగాహన కార్యక్రమాలకు వినియోగించాలన్నారు.

కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు.

గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , హేమలత, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరివెళ్ల విద్యార్థులు.



**సిరివెళ్ల పల్లెవెలుగు**

సిరివెళ్ల గ్రామంలో గల హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరివెళ్ల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ జరిగిన జిల్లా స్థాయి బేస్బాల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు 9వ తరగతి విద్యార్థిని రిహాన్ హుస్సేన్ ఏడవ తరగతి విద్యార్థిని అక్షర మహిన్ అదేవిధంగా ఏడవ తరగతి విద్యార్థిని సీమ సాఫ్ట్బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుండి నెల్లూరు ఒకటో తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు షేక్షావలి తెలియజేశారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు , ట్రాఫిక్ నిభందనలు పాటించి సురక్షితంగా గమ్యం చేయండి.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**





రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకునంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ సూచనలతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యాక్రమాలను ఏర్పాటు చెయ్యడతో పాటు ఎం వి(మోటార్ వెహికల్ )చట్టాన్ని కఠినంగా అమలు చేయడం మరియు జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను( బ్లాక్ స్పాట్ ) గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు అనగా స్పీడ్ బ్రేకర్స్ ను ,స్టాపర్స్ బోర్డ్స్ ను ,రేడియం స్టికర్స్ ను ,డేంజర్స్ సిగ్నల్ ను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో భాగంగా నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా నంద్యాల కర్నూల్ నేషనల్ హైవేలో చాబోలు మరియు వెంకటేశ్వరాపురం గ్రామాలవద్ద ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో ( బ్లాక్ స్పాట్ ) నేషనల్ హైవే అథారిటి వారి సహకారంతో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనాల వేగాన్ని తగ్గించడం కొరకు స్టాపర్స్ బోర్డ్స్ ను మరియు రేడియం స్టికర్స్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది.

అనంతరం నంద్యాల పట్టణ కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీ నందు గల నలంద జూనియర్ కళాశాల నందు సుమారు 200 మంది విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు ప్రతి ఒక్కరూ వాహనాలు నడుపునప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపరాదని, ఫ్లక్ కార్డుల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.

పోలీసు అధికారుల సూచనలు

1.“ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి %-% శిరో భారం కాదు.. రక్షణ కవచం.

2.డ్రైవింగ్ చేసేటపుడు వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి. 3.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. 4.మైనర్ డ్రైవింగ్ చేయరాదు.

5.మద్యం సేవించి వాహనాలు నడపరాదు. 6.రాంగ్ రూట్స్ లో ప్రయాణించరాదు.

7.వాహనాలను కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి.

8..త్రిబుల్ రైడింగ్ చేయడం ప్రమాదకరం.

9.వేగం కన్నా ప్రాణం మిన్న’ అన్న సూత్రాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

10.“ రోడ్డు దాటే సమయంలో రెండు వైపులా గమనిస్తూ, అప్రమత్తంగా ఉంటూ దాటాలి. 11.ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం జరిగింది.

## దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు.



**శిరివెళ్ల (పల్లెవెలుగు):-**

శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆదివారం ఉదయం నవంబర్ 23న భగవాన్ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వర రెడ్డి తెలియజేశారు. శ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా గారి శత జయంతి జన్మ దినోత్సవ వేడుకలలో భాగంగా కోటపాడు గ్రామంలోని పురవీధుల గుండా సత్య సాయి బాబా స్వామి వారి చిత్రపటాన్ని నగర సంకీర్తన మధ్య ఊరేగిస్తున్నట్లు నాగ మల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్ష దైవం అయినటువంటి పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా అంతర్జాతీయ స్థాయిలో కలియుగంలోని ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా తన లీల ద్వారా అద్భుతాలు చూపించారని సత్య సాయి బాబా బోధనలు, సేవా తత్వం, మానవత్వపు విలువలు యువతకు ప్రేరణగా ఉంటాయని,అభివృద్ధికి సైతం వెలకట్టలేని సహాయం చేసిన మానవ రూపంలో ఉన్న దైవం అని ఆధ్యాత్మిక ధోరణిలో వెల్లడించారు.సత్యసాయి శ్రీనివాస్ ట్రస్ట్ ద్వారా సకల మానవాళికి ఎంతోమందికి సేవా సహకార

## ప్రజా ఉద్యమంలా ఓట్ చోరీ సంతకాల సేకరణ.



**.ఓట్ చోరీపై దిశా నిర్దేశం చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు , ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ.**

**నాగర్ కర్నూల్ నవంబర్ 22, పల్లె వెలుగు దినపత్రిక:**

నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, జిల్లా టిపిసిసి ఉపాధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. మోటో చోరీ ప్రజాస్వామ్యంలో ఎంతవరకు సంబంధించి ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపి అవలంబించిన విధానాలను ఎండగట్టేందుకు కార్యకర్తలు, అభిమానులు ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ కాయితి విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, రాములు యాదవ్, శ్రీనివాస్ రాథో, క్యామ మల్లేష్, వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**వెల్దండ నవంబర్ 22 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల పరిధిలోని పోతెపల్లి గ్రామానికి చెందిన డీలర్ వెంకటయ్య మాతృమూర్తి అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పలువురు బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ. 5 వేలు గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ రూ.10 వేల రూపాయలు, పోతేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్మ వెంకటరెడ్డి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్,యువ నాయకులు పోలే అశోక్, తగుళ్ల కొండల్ యాదవ్, శ్రీనివాసులు, బాల్ జంగయ్య, అంజి మాస్టర్, తానేష్ యాదవ్, లింగమయ్య, బొల్లంపల్లి రేషన్ డీలర్ పకాడి జగదీష్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలల్లో ఏరులై పారుతున్న మద్యం.

**వెల్దండ, నవంబర్ 22, పల్లె వెలుగు దినపత్రిక:**

మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాల్లో మద్యం ఏరులై పారుతుంది . గుడుంబా అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఇదంతా 'మామూలు' గానే కనిపిస్తోంది. లైసెన్సుడ్ దుకాణ నిర్వాహకులు విక్రయాలను పెంచుకునేందుకు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. దాదాపు 60 శాతం మద్యం వీటి ద్వారానే అమ్ముడు పోతుంది. గొలుసు కట్టు దుకాణాల్లో ఒక్కో సీసాపై అదనంగా రూ.20 రూపాయలు వసూలు చేస్తున్నారని మద్యం కొనుగోలు దారులు చెబుతున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం



అమ్మకాలతో నిత్యం గొడవలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో మద్యం దుకాణాలను కట్టడి చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు .

# డిసిసి అధ్యక్ష పదవికి మరోసారి ఎన్నికయిన.. చిక్కుడు వంశీకృష్ణ.

**. అధ్యక్షుడుగా డాక్టర్ వంశీకృష్ణ ముచ్చటగా మూడోసారి ఎన్నిక.**

**నాగర్ కర్నూల్ నవంబర్ 22 పల్లె వెలుగు దినపత్రిక:**

నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు కాంగ్రెస్ అధిష్టానం మరోసారి అవకాశం కల్పించింది. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అధ్యక్షులను నియమించింది. ఇందులో భాగంగా జిల్లా డీసీసీ అధ్యక్షుడుగా డాక్టర్ వంశీకృష్ణ నియమితులయ్యారు. డీసీసీ అధ్యక్షులు నియామకం కోసం అక్టోబర్ లో దరఖాస్తుల సేకరించిన ప్రక్రియ తెలిసిందే. దీంతో కొత్త అధ్యక్షులు పేర్లను పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించారు.డిసిసి పదవికి చాలామంది పోటీ చేసుకోగా అధిష్టానం చిక్కుడు



వంశీకృష్ణ వైపే మొగ్గు చూపింది. చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2004లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుంచి తన సమీప ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి పి. రాములు పై గెలిచి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తరువాత 2009 లో జరిగిన ఎన్నికలలో ఓటమిపాలయ్యారు. తెలంగాణలో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014,2018 జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు పై 49,326 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పని చేస్తానని చెప్పారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే కసిరెడ్డి.

**వెల్దండ నవంబర్ 22 పల్లె వెలుగు దినపత్రిక:**

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రధానంగా అమలవుతున్న పథకాలలో ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళ అధ్యక్షురాల నియామకం, ఆర్టీసీ బస్సుల కొనుగోలు లో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ రహిత రుణాలు , ఈ కార్యక్రమాల ద్వారా మహిళలను ఆర్థికంగా స్వావలంబన ,సామాజికంగా బలపర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట.వెంకటయ్య గౌడ్ ,మాజీ



సర్పంచ్ భూపతి రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఎర్ర శీను ముదిరాజ్, మండల సూపరిండెంట్ మోహన్ లాల్, కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, గుద్దేటి కిష్టాల్, మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు ఆదర్శనీయంరోటరీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ ఎంకే రవీంద్ర

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 22, పల్లె వెలుగు**

రోటరీ క్లబ్ సేవలు పలువురికి ఆదర్శనీయమని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంకే రవీంద్ర తెలిపారు. శనివారం స్థానిక రోటరీ క్లబ్బులోని సమావేశ మందిరంలో రొటరి క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత ప్రపంచాన్ని చూడడానికి కారణం రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ అన్నారు. అలాగే సేవా కార్యక్రమాల్లో ప్రపంచంలోనే నెంబర్ వన్ సంస్థగా ముందుందని, యిలాంటి రోటరీ క్లబ్బు ఆళ్లగడ్డ పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం గర్వకారణం అన్నారు. పట్టణంలో విన్నర్ విల్ క్లబ్, రోటరీ క్లబ్బు సంయుక్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి ఇన్నర్ విల్ క్లబ్బు సభ్యులందరినీ ఆయన ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అటు రోటరీ క్లబ్ ఇటు విన్నర్ సభ్యులు మరింత



ముందుకు రావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ సొంత ఖర్చులతో అందజేసిన దుప్పట్లను రోటరీ క్లబ్ గవర్నర్ ఎంకే రవీంద్ర ఆయన సతీమణి ఎంకే వేద చేతుల మీదుగా పేదలకు అందజేశారు. అలాగే ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామంలో బస్టాప్ నందు పోలే పల్లె సత్యనారాయణ 10వేలు విలువచేసే రెండు రెండు సిమెంట్ బెంచీలు, అలాగే దేవిశెట్టి చంద్రుడు ఆయన భార్య కళ్యాణి జ్ఞాపకార్థం ఆళ్లగడ్డ పట్టణం యందు 10వేలు విలువచేసే రెండు సిమెంట్ బెంచీలను గవర్నర్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ గవర్నర్ దంపతులను ఆళ్లగడ్డ రోటరీలకు సభ్యులందరూ ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఎగువ దిగువ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని రోటరీ క్లబ్ గవర్నర్ ఎంకే రవీంద్ర దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి హరీష్ బాబు, రోటరీ క్లబ్ సెక్రటరీ బైసాని రవి ప్రకాష్, ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా రోటరీ ఆఫీసర్ టీఎంసీ వేణుగోపాల్, రామచంద్రారెడ్డి, దేవిశెట్టి చంద్రుడు, న్యాయవాది సుబ్బారెడ్డి, బాలిరెడ్డి, రవి, మల్లేశ్వర్ రెడ్డి, పేరూరు విజయ్ కుమార్, శబరిష్ సత్యం, రత్నరాజు, బద్రిశెట్టి సత్యనారాయణ ఎలిశెట్టి సురేష్ , మాటీవీ ప్రసాద్, ఇన్నర్ విల్ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు కవిత, బైసాని ఉమా, రమాదేవి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అరటి రైతు ఆశలు గల్లంతు..
# గిట్టుబాటు ధర లేక విలవిల

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు.పంటలు బాగా పండి దిగుబడి బాగా వచ్చి మంచి ధర పలికితే అంతకంటే రైతుకు ఆనందం ఉండదు. కాని వ్యాపారుల మాయాజాలంతో ధర ఉంటే దిగుబడి ఉండదు, దిగుబడి ఉంటే ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక అయినకాడికి అమ్ముకుని నష్టాల ఊభిలో కూరుకుపోతున్నాడు అన్నదాత. కౌలు రైతుల పరిస్థితి అయితే మరి దయనీయంగా మారుతోంది. మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే అప్పు దొరక్క నానా అవస్థలు పడి చివరకు బలవన్మరణాలకు పాల్పడతున్నారు. ప్రస్తుతం అరటి రైతుల పరిస్థితి ఇలాగే ఉంది. మహానంది మండలంలో సుమారు ఆరు వేల ఎకరాల్లో రైతులు వివిధ రకాల అరటి పంటలను సాగుచేస్తున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ ఏడాది ప్రతి సంవత్సరం కంటే తక్కువ దిగుబడి వచ్చింది. మంచి రేటు వస్తుందని ఆశించిన రైతులకు చివరికి కన్నీళ్లే మిగిలాయి. ఎకరాకు సుమారు లక్ష నుండీ లక్షన్నర వరకూ రైతులు పెట్టుబడి పెట్టారు. కౌలురైతులు సుమారు రూ.60 వేల మేర ముందుగా కౌలు ఇచ్చియున్నారు. పంట చేతికి రావడంతో గెలలను కోసి అరటి మార్కెట్‌కు తరలిస్తే గెలవక్కింటికి రూ.100 కూడా రాకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే పక్వానికి వచ్చిన గెలలు అరటి తోటల్లో గెలలు ముగ్గిపోతున్నాయి. ఈ మండలంలో పండిన పంట ఎక్కువ శాతం గుంటూరు, బాపట్ల మార్కెట్లకు తరలిస్తూ ఉంటారు. మహానంది మండలంలో పండించే సుగంధం రకం అరటికి ఒడిశాలో విపరీతమైన డిమాండు ఉంటుంది. మన నంద్యాల జిల్లాల్లో నుంచే ఎక్కువగా అక్కడికి సుగంధం రకం అరటి గెలులు ఎగుమతి అయ్యేవి. అయితే ప్రస్తుతం అక్కడ కూడా సాగు విస్తారంగా చేపట్టారు. అలాగే మహానంది మండలం నుంచి మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు అరటి ఎగుమతులు చేస్తూ ఉంటారు ఆ రాష్ట్రాల్లోనూ అరటి సాగును చేపట్డంతో



ఎగుమతులు తగ్గాయి. అరటిని కొనుగోలు చేసే నాథులు లేకపోవడంతో మండలం లోని రైతులు ఆందోళన చెందుతున్నారు. కళ్లెదుటే పంట ముగ్గిపోతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. గతేడాది కార్తీక మాసంలో టన్నుకు సుమారు రూ.28వేల నుంచి రూ.30వేల వరకూ ధర పలికింది. ప్రస్తుతం అరటి టన్నుకు 6వేలు వస్తుంది .అరటి లోడింగ్ కోసం కూలే రూ.300 చెల్లించాల్సి వస్తుందని, తమకు రూపాయి కూడా మిగలట్లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ఇక్కడ దళారీ వ్యవస్థ పెరిగిపోవడంతో గిట్టుబాటు ధర లభించట్లేదని రైతులు చెబుతున్నారు. కూలి ఖర్చులు కూడా రాకపోవడంతో పంటను మార్కెట్‌కు తరలించే పరిస్థితి కానరాకపోవంతో పొలాల్లోనే గెలలను వదిలేస్తున్నారు. అరటి రైతులకు ఈ ఏడాది తీవ్రస్థాయిలో కష్టాలు, నష్టాలు వెంటాడుతున్నాయి. ఒకపక్క ఆందోళన చెందుతుంటే మరోవైపు ప్రకృతి కోపంతో రైతులు మరింత కృంగిపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని అరటి రైతులు కోరుతున్నారు.

## పాత ప్రిన్సిపాల్ వద్దు...
## నూతన ప్రిన్సిపాల్ కు భాద్యతలివ్వాలి

**- పెద్దకడుబూరు కేజీబీవీ పాఠశాలలో అవినీతి ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**- పెద్దకడుబూరు కేజీబీవీ లో నూతన ప్రిన్సిపాల్ గా జ్యోతి కు భాద్యతలు అప్పగించాలి**

**- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారులకు వినతి**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం నవంబర్ 22 :-** పెద్దకడబూరు మండలం బాలికల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ అవినీతి కి పాల్పడుతున్నారని ఆమెను వెంటనే సస్పెండ్ చేసి, ఈ స్థానంలో ఇటీవల బదిలీపై మద్దికేర కేజీబీవీ పాఠశాల నుండి వచ్చినటువంటి ప్రిన్సిపల్ జ్యోతి కి ప్రభుత్వం వెంటనే బాధ్యతలను అప్పగించాలని స్థానిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ఉన్నత స్థాయి జిల్లా విద్యాశాఖాధికారులను కోరడం జరిగింది. బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ఎదురుకుంటూ జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు ఉన్న బదిలీని భేఖాతారు చేస్తున్నా ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ ను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేయాలనీ, పెద్దకడుబూరు గ్రామంలో కెజిబివి పాఠశాల ముందు శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు బొగ్గుల సుధాకర్, సందీప్ లు మాట్లాడుతూ గతంలో రెండు సార్లు చాలా అవినీతి ఆరోపణలు చవిచూస్తు కేజీబీవీ ప్రిన్సిపల్ గా రుక్సానా పర్వీన్ విధులు నిర్వహిస్తున్నారని, ఈ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించక, సకాలములో విధులకు హాజరు కాకుండా, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా విధులు నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ కు ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారులు ఆమె పై బదిలీవేటు వేయడం జరిగిందని, అయినా జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలకు విరుద్ధంగా ప్రస్తుతం ఆమె రిలీవ్ కాకుండా ఈ పాఠశాలలోనే ఉండడంపై తీవ్రంగా మండిపడ్డారు. బదిలీపై వచ్చిన నూతన ప్రిన్సిపాల్ జ్యోతి కు వెంటనే స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఆమెకు భాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారులుగా డిఇఓ ఏమాంత్రం స్పందించకుండా ఉంటూ కాలయాపన చేస్తే మాత్రం తక్షణమే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘులా నాయకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు నరసప్ప, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైసిపి నేత శ్రీకాంత్ రెడ్డి

**అనుచరులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**సిపిఐ డిమాండ్**

**బద్వేల్ నవంబర్ 22 (పల్లె వెలుగు)**

ఎద్దుల ఈశ్వర్ రెడ్డి కాలనీలో నివసిస్తున్న దళితులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైసిపి నేత శ్రీకాంత్ రెడ్డి, వారి అనుచరులుపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం సిపిఐ ఏరియా ప్రతినిధుల బృందం కాలనీ సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం శ్రీకాంత్ రెడ్డి వారి అనుచరులు కాలనీలోకి వచ్చి మీరు ఎలా కాపురం ఉంటారో అని



బెదిరించి వెళ్లారు అంతటితో ఆగకుండా శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు వారి అనుచరులైన కొంతమంది వ్యక్తులతో కాలనీకి వచ్చి ఈరోజు రాత్రికి మీ అంత తేలుస్తాం మాల మాదిగలు ఇక్కడ మీరు ఏ విధంగా కాపురం ఉంటారో మేము చూస్తామని మరోసారి బెదిరించి, ఈ రాత్రికి మీ అంతు తెలుస్తామని చెప్పి అదే రాత్రి ఒంటిగంటకు జెసిపి, దాదాపుగా 50 మంది బైకులలో వచ్చి దళితులపై దాడి చేయాలని ప్రయత్నించడం దుర్మార్గమని దీన్ని భారత కమ్యూనిస్టు పార్టీ గా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . ఎద్దుల ఈశ్వర రెడ్డి కాలనీవాసులపై శ్రీకాంత్ రెడ్డి అరాచకాలు ఎక్కువ అవుతున్నాయని వారు తెలిపారు. దళితులపై దాడి చేయడానికి ప్రయత్నించిన వారి పైన బద్వేల్ పోలీస్ స్టేషన్ లో కడప జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేస్తామన్నారు .శ్రీకాంత్ రెడ్డి వారి అనుచరులపై కేసు నమోదు చేయాలని మళ్లీ ఇలాంటి వి పునరావృత్తమైతే పేదలకు అండగా కమ్యూనిస్టు పార్టీ గట్టిగా నిలబడుతుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా సహాయ కార్యదర్శిలు ఇమ్మానుయేలు, పివి రమణ కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, నాగరాజు పెంచలయ్య మునిరత్నం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరు పర్యటనకు విచ్చేసిన సీపీఎం జాతీయ నాయకులు

**బీవీ రాఘవులను కలిసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**






**నెల్లూరు జిల్లా. నవంబర్ 22** పల్లెవెలుగు జిల్లా బ్యూరో నెల్లూరు జిల్లా లో బాలాజీనగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిరాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి వామపక్ష పార్టీలతో ప్రత్యేక అనుబంధం కలిగివున్న సోమిరెడ్డి సోమిరెడ్డిని మొదటి నుంచి సొంత సోదరుడిలా ఆదరిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు వామపక్ష పార్టీలతో కలిసి చేసిన అనేక ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించిన సోమిరెడ్డి ఈ క్రమంలో జాతీయ నేత బీవీ రాఘవులతో పలు ఉద్యమాలు, ప్రజా పోరాటాలకు సంబంధించిన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## పోరుమామిళ్ల కొత్త సిఐ హేమసుందర్‌రావును దళిత-గిరిజన జేఏసీ, హ్యూమన్ సభ్యుల సత్కారం



**పోరుమామిళ్ల నవంబర్ 22 ( పల్లె వెలుగు)**

నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. సమస్యలు ఏవైనా సరే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం మార్గం చూపిస్తానని ఎవరు గొడవలు పడవద్దు అని అందరు సామరస్యంగా ఉండాలని నా కోరిక అని సిఐ గారు చెప్పడం చాలా ఆనందకరమైన విషయం సమస్యలు ఏవైనా మీ దృష్టికి వస్తే వెంటనే నా దృష్టికి తీసుకురండి నేను సానుకూలంగా స్పందిస్తానని చెప్పడం జరిగినది వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకురండి పరిష్కారం చేస్తారని హామీ ఇవ్వడం జరిగినది వారికి అభినందనలు తెలుపుతూ. నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. జిల్లా కన్వీనర్ డాక్టర్ సుజిత్ కుమార్. మైదుకూరు డివిజన్ చైర్మన్ మోరతోటి అలివేర్. దళిత నాయకులు బొజ్జ చిన్న బాబు. సుబ్బరాయుడు పాల్గొనడం జరిగినది.

## భక్తి - సేవ ప్రజలతో అనుబంధం



**కోసిగి, నవంబర్ - 22 (పల్లెవెలుగు):** మంత్రాలయం టిడిపి ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, కోసిగి మండలం చిన్న భూంపల్లి మరియు పెద్ద భూంపల్లి గ్రామాలలో నిర్వహించిన శ్రీ నరసింహస్వామి రథోత్సవ మహోత్సవాలలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. మాస్ లీడర్ మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల పిలుపు స్వామివారి ఆశీర్వాదం –ప్రజల ప్రేమ ం ఇవే మాకు నిజమైన బలం అని భావోద్వేగంగా అన్నారు. చిన్నభూంపల్లి, పెద్ద భూంపల్లి ప్రజలు చూపిన ఆతిధ్యం గౌరవం ఆయనను ఎంతగానో స్పృశించింది. ప్రతి అడుగులోనూ 'ప్రజలతో ఉన్న మన అనుబంధం ఎన్నటికీ తగ్గదనే భావన' కనిపించింది. ఈ గ్రామాలు స్వామివారి కాపాడే స్థలాలు, మనం సేవ చేసే బాధ్యతతో ఉన్నవాళ్ళం అని గ్రామస్తులకు చెప్పారు. భక్తులతో కలిసి రథాన్ని లాగి ఉత్సవ శోభను పెంచారు. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు కలిసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడంపై ప్రశంసలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, గ్రామ సమస్యలు, రాబోయే కార్యక్రమాలపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రతి ఉత్సవం మన సంస్కృతికి ఆత్మ. దాన్ని కాపాడటం మనందరి ధర్మం" అని గ్రామ ప్రజలకు సందేశం ఇచ్చారు. అనంతరం రథోత్సవ కమిటీ, గ్రామ యువతకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న, వక్రాన్ని వెంకటేష్ సాతనూర్ కోసిగయ్య, హెళగుంద కోసిగియ్య,మరియు ముఖ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డికి అందజేశారు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 23:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి , పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి సేకరించిన సంతకాల పుస్తకాలను, ఎమ్మిగనూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి నివాసంలో, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి కి అధికారికంగా అందజేశారు.కనకవీడు గ్రామ ప్రజల ఇంటింటికి వెళ్లి పేదల హక్కుల పరిరక్షణ కోసం సేకరించిన సంతకాలు, ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని వారు తెలిపారు తెలిపారు ఈ సందర్భంగా ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులు చూపుతున్న కృతనిశ్చయాన్ని అభినందిస్తూ, పేదల కోసం జరుగుతున్న ఈ ఉద్యమాన్ని మరింత బలపరచాలని సూచించారు.కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి , కనకవీడు నాయకులు చిన్నయ్య శివన్న, నరసింహులు, స్వామి దాసు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# జల్ సంచయ్- జన్ భాగీదారీ (జే.ఎస్.జే.బీ) అవార్డు అందుకున్న నెల్లూరు జిల్లా డ్వామా పీడీ గంగాభవానిని



**నెల్లూరు జిల్లా. నవంబర్ 22 ( పల్లెవెలుగు జిల్లా బ్యూరో )** నెల్లూరులోని ఈ రోజు వేదాయపాళెం టి డీ పి కార్యాలయంలో నెల్లూరు జిల్లా డ్వామా పిడీ ని సత్కరించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వర్షపు నీటిని వడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడంతో పాటు జలసంరక్షణకు విశేష కృషి చేసినందుకు గాను నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంతి సీఆర్ పాటిల్ చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి అవార్డు అందుకున్న గంగాభవాని

# చేజర్ల మండలం నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించినారు



**నెల్లూరు జిల్లా చేజర్ల. నవంబర్ 22/11/2025**
**( పల్లెవెలుగు జిల్లా బ్యూరో )**

నెల్లూరు జిల్లా చేజర్ల మండల నూతన తహశీల్దారు గా ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన ఆర్.మస్తానయ్య... గతంలో పొదలకూరు MLS పాయింట్ లో స్పెషల్ డిప్యూటీ తహశీల్దారు గా చేస్తున్న ఆర్.మస్తానయ్య ను జిల్లా కలెక్టరు చేసిన బదిలీల్లో చేజర్ల మండల తహసీల్దారు గా బదిలీ చేశారు

# ఓంకారంలో విద్యా సంస్థల నేత రామకృష్ణారెడ్డి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 22 :** నంద్యాల రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి రామకృష్ణారెడ్డి శనివారం మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకము అమ్మ వారికి నిర్వహించిన కుంకుమార్చన, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి ధర్మకర్తల సభ్యులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్,అర్చకులు చక్రపాణి శర్మ,వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి దేవస్థానం ఆవరణ యందు భక్తులు క్యూ లైన్ కు సంబంధించి రేకుల షెడ్లను నిర్మించారని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తెలిపారు.

# “శివుడికే శఠగోపం పెట్టిన సోమిరెడ్డి”






**- కాకాణి**

**నెల్లూరు జిల్లా:తేది:22-11-2025**
**పల్లెవెలుగు జిల్లా బ్యూరో**

సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, కాకుటూరు గ్రామంలోని శివాలయ భూముల అన్యాక్రాంతంపై జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయానికి భక్తులతో కలిసి వెళ్లి, జిల్లా సహాయక కమీషనర్ గారికి వినతి పత్రం అందజేసి, శివాలయ భూములను కాపాడాలని కోరిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. సోమిరెడ్డి చెర నుండి శివాలయ భూములను కాపాడమని పాటలు పాడి, భజనలు చేసి శివుడ్ని వేడుకుంటూ, వినూత్న తరహాలో నిరసన తెలియజేసిన భక్తులు. కాకుటూరు గ్రామంలోని సర్వే నెంబర్ 63-1%ూా% లో గల 48 సెంట్ల శివాలయ భూమిని సోమిరెడ్డి ఎలా కాజేశాడో, దేవాదాయ శాఖ అధికారులకు ఆధారాలు చూపించి, వివరించిన కాకాణి స్క్రోలింగ్ పాయింట్స్- సోమిరెడ్డి తన ధనదాహాన్ని తీర్చుకునేందుకు శివాలయ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేశాడు- కాకుటూరు గ్రామంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రసిద్ధ శివాలయానికి భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయలు విలువ కలిగిన 48 సెంట్ల భూమిని సోమిరెడ్డి స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కోటి రూపాయలకు అమ్మేశాడు- 1980లో అల్లూరు హరిప్రసాద్ రెడ్డి అనే భక్తుడు సర్వే నెం. 63/1 లోని 48 సెంట్ల భూమిని దేవునికి రాసిచ్చాడు.- డాక్యుమెంట్లలో గానీ, రెవిన్యూ రికార్డులలో గానీ 48 సెంట్ల భూమి దేవాలయ భూమిగానే ఉంది- సోమిరెడ్డి కోటి రూపాయలకు అమ్మేసిన 48 సెంట్లు భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రోడ్డు నిర్మించుకున్నారు- శివాలయానికి చెందిన 48 సెంట్లు భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్ గారు, ఆర్డిఓ గారి దృష్టికి తీసుకొని వెళ్లాం- 48 సెంట్లు భూమికి యజమాని దేవుడు కాబట్టి, అది పట్టా భూమి అని సోమిరెడ్డి తహశీల్దార్ చేత స్టేట్ మెంట్ ఇప్పించాడు.- అధికారులు ప్రభుత్వ భూములతో పాటు, దేవుని భూములను కూడా పట్టించుకోవడం లేదు- జిల్లాలో రెవెన్యూ శాఖ పరిస్థితి దారుణంగా ఉంది.- దోపిడీకి గురవుతున్న దేవాలయ భూములను అధికారులు జోక్యం చేసుకొని కాపాడాలి.- సోమిరెడ్డి శివునికి శఠగోపం పెట్టి, దేవుని భూములకు ఎసరు పెడుతున్నాడని భక్తులు ఆవేదన చెందుతున్నారు.- కూటమి ప్రభుత్వంలో అందరినీ కాపాడే దేవుడి భూములకు రక్షణ లేకుండా పోయింది.- దేవాలయ ధర్మకర్తలకు దేవుని భూములను ఇష్టారాజ్యంగా అమ్మే హక్కు లేదు- దేవాలయాల ఆస్తులను అమ్మాలంటే కోర్టు అనుమతితో, వేలంపాటల ద్వారా వేలం నిర్వహించాలని కోర్టు ఆదేశాలు ఉన్నాయి.- సోమిరెడ్డి దేవుని భూమితో పాటు, పంచాయతీ నిధులు కూడా దోచుకునేందుకు స్కెచ్ వేశాడు.- సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు శివాలయం భూమిలో లేఔట్ యజమాని ద్వారా రోడ్డు నిర్మించి, పంచాయతీ నిధులతో నిర్మించినట్లు చూపించి, పంచాయతీ నిధులను కూడా కాజేసేందుకు సిద్ధపడ్డారు.- సోమిరెడ్డి గుడితో పాటు, గుడిలోని లింగాన్ని కూడా మింగేందుకు దేవుడినే శక్తి ప్రసాదించమని హోమాలు చేస్తున్నాడు.- ఇప్పటికే సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలోని సహజ వనరులను సర్వం దోచుకున్నాడు.- సర్వేపల్లిలో ఇసుక, గ్రావెల్, మట్టి, బూడిద దేనిని వదలకుండా దోపిడీ చేశాడు- ప్రైవేట్ వ్యక్తుల భూములలో టేకు చెట్లను నరకించడం, దేవాలయాల భూములను అమ్మేయడం, బూడిద ట్యాంకర్లను దారి దోపిడీ చేయడం, ఆయిల్ అసోసియేషన్ ను ఆదాయ వనరులుగా చేసుకొని వ్యాపారస్తులను బెదిరించడం లాంటి ఎన్నో అక్రమాలు చేస్తున్నాడు- కూటమి ప్రభుత్వంలో సనాతన ధర్మమంటూ మాటలకే పరిమితమవుతూ, దేవుని సొత్తును నిట్టనిలువునా దోపిడీ చేస్తున్నారు- కూటమి ప్రభుత్వానికి దేవుని పై నమ్మకం ఉంటే, భక్తుల మనుభావాలు కాపాడాలనుకుంటే కాకుటూరులో సోమిరెడ్డి కాజేసిన దేవుని భూమిపై విచారణ జరిపించాలి.- సోమిరెడ్డి వ్యవసాయం గురించి, నీటిపారుదల గురించి నాకు అవగాహన లేదంటూ మాట్లాడుతున్నాడు.- సోమిరెడ్డి లాగా ఇంటర్మీడియట్ లాంటి పెద్ద చదువులు చదివిన చీఫ్ ఇంజనీర్ స్థాయి నాది కాదు.- నేను కేవలం సివిల్ ఇంజనీరింగ్ మాత్రమే చదివాను.- సోమిరెడ్డికి నేను ఛాలెంజ్ విసురుతున్నా, నా ఛాలెంజ్ స్వీకరించే దమ్ము సోమిరెడ్డికి ఉందా!.- సోమిరెడ్డితో నేను నీటిపారుదల రంగానికి చెందిన హైడ్రాలిక్స్, ఫ్లుయిడ్ మెకానిక్స్ సబ్జెక్టుల గురించి ఏ వేదికనుంచైనా రైతుల సమక్షంలో మీడియా ముందే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నా..- సోమిరెడ్డికి ఇరిగేషన్ సబ్జెక్ట్ తెలియకపోతే, నా దగ్గరకు ట్యూషన్ కి రావచ్చు.- సోమిరెడ్డి ఇరిగేషన్ సబ్జెక్టులో ఏమాత్రం అవగాహన లేకున్నా, తానేదో నీటిరంగ నిపుణుడిలాగా గ్రామాలలో మాట్లాడుతూ, తిరుగుతూ, పబ్బం గడుపుతున్నాడు.- మహానుభావుడు జక్కా వెంకయ్య గారి దగ్గర రెండు ముక్కలు నేర్చుకొని,తనకే అంతా తెలిసినట్లు చీఫ్ ఇంజనీర్ లాగా సోమిరెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం.- సోమిరెడ్డికి దమ్ముంటే, రైతుల సంక్షేమం గురించి, వ్యవసాయం గురించి బహిరంగ చర్చకు సిద్ధపడాలి.- చందాలు వేసుకొని రైతులు చేసుకున్న పనులకు ఇరిగేషన్ లో దొంగ బిల్లులు చేసుకోవడంలో సోమిరెడ్డి సిద్ధహస్తుడు.- సోమిరెడ్డి అకౌంట్స్ లో నెం.1, మనిషిని చూసి, లెక్కగట్టి డబ్బులు వసూలు చేయడంలో మొనగాడు.- అవినీతి చేసి మొద్దు బారిన సోమిరెడ్డి, నా దగ్గరకు ట్యూషన్ కు వస్తే, ఇరగదీసైనా సరే, రైతులకు ఎలా మంచి చేయాలో నేర్పిస్తాను.- ప్రజల ఆస్తులను దోచుకుంటున్న సోమిరెడ్డిని, ప్రజలు సమాజం నుండి బహిష్కరించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.- కూటమి ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రోడ్డు వేసిన భూమి దేవాలయానికి చెందినది కాదని నిరూపిస్తే, నాపై మరో కేసు పెట్టించుకోవడానికి కూడా సిద్ధం!- దేవాలయానికి చెందిన భూములలో నిర్మించిన రోడ్డును చూసి, అక్కడ ఇళ్ల ప్లాట్లు కొన్న వ్యక్తులు రేపటి రోజు సిమెంటు రోడ్డు భూమిని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుంటే, ప్లాట్లు కొన్నవారికి జరిగే నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో చెబుతారా!.- కూటమి ప్రభుత్వపు అరాచక పాలనలో దేవుని ఆస్తులకు సైతం భద్రత లేదు- దేవుని నమ్మే ప్రజల మనోభావాలను కాపాడే విధంగా దేవాలయ భూములను అధికారులు కాపాడాలి.- అధికారులు చర్యలు చేపట్టని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం.- దేవుని భూములు కాపాడుకోవడానికి భక్తులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేస్తున్నాం.

# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు



**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచినా, ఇసుక అక్రమంగా రవాణా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు తాలుకా సిఐ తేజా మూర్తి తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూలు తాలుకా పోలీసు అధికారులు , సిబ్బంది తుంగ భద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణా జరగకుండా గస్తీ పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. నిఘా ను పటిష్టం చేశామన్నారు. తుంగ భధ్ర నది నుండి ఇసుక అక్రమ రవాణా చేయకుండా గస్తీ పోలీసులు పరిశీలించారన్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేయడం, ఇసుకను అక్రమంగా నిల్వ చేయడం నేరమని, అనుమతులు లేకుండా ఇసుకను తోడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాశినాయన మండలం పట్ల ప్రత్యేక ధ్రుష్టి సారిస్తాం

## సీఐ హేమసుందర్ రావు



**పోరుమామిళ్ల, నవంబర్ 22( పల్లె వెలుగు)**

శనివారం కాశినాయన మండల తెలుగుదేశం నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమసుందర్ రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...సమస్యలు ఏవైనా సరే నాదృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గం చూపిస్తానని సీఐ అన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కోసం ప్రజలందరూ కూడా సహకరించాలని, ఎవరు కూడా ప్రశాంత వాతావరణానికి భంగం కల్గించవద్దని అన్నారు. కాశినాయన మండలం పట్ల ప్రత్యేక ధ్రుష్టి సారిస్తామని అన్నారు. అసాంఘిక కార్యక్రమాల పట్ల అందరము కూడా అప్రమతంగా వుండాలన్నారు. ఏ మైన సమస్యలు ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ బంగారు గురివిరెడ్డి, మండల అధ్యక్షుడు విజయ కుమార్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి,యూనిట్ ఇంచార్జి రోహిత్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,టీడీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, కొండా దుగ్గిరెడ్డి, ఎన్టీఆర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు సహకరించండి

## రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోండి

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రశ్నలు సహకరించాలన్నారు. అదేవిధంగా ఫార్మ్ 6, 7, 8 లను పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని వారు స్థానిక ఓటరు అయి ఉండాలని, అలా లేని పక్షంలో నియోజకవర్గ అభ్యర్థులను బూతు లెవల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ తెలిపారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ కు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదించడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్, పంచాయితీ ఎన్నికలలో ఈవీఎం మిషిన్లకు బదులుగా బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేసేలా చూడాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓకు నివేదించారు.

# చామకాలుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జెసి కొల్లా బత్తుల కార్తీక్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



నంద్యాల పట్టణంలోని చామకాలువకు కేటాయించిన భూమిని కొంతమంది ఆక్రమదారులు ఆక్రమించుకుంటున్నారనే ఫిర్యాదులు రావడంతో శనివారం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ చామకాలువకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....గతంలో చామకాలువకు వరద నీరు వచ్చిన సమయంలో నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. దీంతో చామకాలువకు రక్షణ గోడ ఏర్పాటు చేసేందుకు కాలువ ఆనుకుని భూసేకరణ చేయడం జరిగింది. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకుంటున్నారన్న ఫిర్యాదు రావడంతో వెంటనే జాయింట్ కలెక్టర్ ఆ ప్రాంతాన్ని రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఎటువంటి ఆక్రమణలు జరగడానికి వీలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. మరియు మున్సిపల్ కార్యాలయం వెనుక వైపు ఉన్న సర్వే నెంబర్ 415 నందు 50 సెట్ల స్థలంలో ఇస్కాన్ వారు టెంపుల్ నిర్మించేందుకు స్థలం కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ స్థలాన్ని కూడా జాయింట్ కలెక్టర్ పరిశీలించి రెవెన్యూ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

# అగసనూరులో ఘనంగా రథోత్సవం

## గజమాలతో తేరును అందంగా అలంకరించారు



**కోసిగి, నవంబర్ – 22 (పల్లెవెలుగు):** మండల పరిధి అగసనూరు గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. సాక్షాత్తు శ్రీరాముని భక్తుడు శ్రీ ఆంజనేయస్వామి కొలువు దీరిన రథాన్ని భక్తులు పోటీపడి ఊరేగించారు. రథోత్సవం కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. కార్తీక మాసం భాగంగా శనివారం సాయంత్రం కిక్కిరిసిన జనసంద్రం నడుమన స్వామివారి రథోత్సవం రంగరంగ వైభోగంగా ప్రారంభమైంది. తొలుత టెంకాయ కొట్టి రథోత్సవాన్ని ముందుకు సాగించారు. భక్తులు తేరును రకరకాల పూలతో గజమాల వేసి అందంగా నిర్వహించారు. తేరు పై ఉన్న స్వామివారిని ప్రజలు తనివితీరా తిలకించి పులకించిపోయారు. రథం ముందుకు సాగుతుండగా భక్తులు గుమ్మడి కాయలు రథచక్రాల కింద ఉంచి మొక్కులు తీర్చు కున్నారు. ఘనంగా రథ ఊరేగింపు అనంతరం స్వామి వారి తేరు తిరిగి తన నిజస్థానంలో నిలిచింది. తీర్థప్రసాదాలు స్వీకరించారు. పండుగలు, ఉత్సవాలు మన సంస్కృతి సంప్రదాయాలను నలుదిక్కులా పరిమళింపజేస్తాయని ఆయన అన్నారు. శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ జనసేన కన్వీనర్లను మర్యాదపూర్వకంగా కలిసిన పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, నవంబర్ 22 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల జనసేన మండల నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య గారు గల్ఫ్ జనసేన జాతీయ స్థాయి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గల్ఫ్ జాతీయ కన్వీనర్ రాంచందర్ నాయక్, గల్ఫ్ జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్, కువైట్ జనసేన పార్టీ కన్వీనర్ పగడాల అంజన్ కుమార్ లను ఆయన సౌజన్యంగా కలుసుకున్నారు. సమావేశంలో రాబోయే స్థానిక స్వశాసన ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ బలం పెంచడం, ప్రజల్లోకి చేరే కార్యక్రమాలు, జనసేన శక్తిని మరింత బలపరిచే రణనీతులు గురించి వారు అభిప్రాయాలు పంచుకున్నారు. నాయకులు మాట్లాడుతూ "జనసేనకు ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని, రాబోయే ఎన్నికల్లో గ్రామస్థాయిలో గెలుపు సాధించాలంటే సేవా కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై ఉద్యమం, బూత్ స్థాయిలో టీమ్ వర్క్ అత్యంత ముఖ్యము. జనసేనకు గతంలో చేసిన సేవలకు ప్రజలు ఇచ్చిన స్పందన మాకు పెద్ద బలం" అని పేర్కొన్నట్లు సమాచారం. శీలంశెట్టి లక్ష్మయ్య గారు కూడా గల్ఫ్ నాయకులకు మండల రాజకీయ పరిస్థితులు, పార్టీ బలం, స్థానికంగా ప్రజల్లో ఉన్న నమ్మకం గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసి పనిచేయాలని ఈ సందర్భంలో నిర్ణయించారు. సమావేశంలో స్థానిక జనసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# డనాపురం కార్తీక పూజల్లో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి

## శ్రీ ఆంజనేయ స్వామి వారిని, హుస్సేనప్ప తాత స్వామి వారిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే



**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 22**

ఈరోజు ఆదోని నియోజకవర్గం ధనాపురం గ్రామంలో కార్తిక మాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారిని మరియు హుస్సేనప్ప తాత స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సేవలు ఆదర్శనీయం

## రోటరీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ ఎంకే రవీంద్ర



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 22, పల్లె వెలుగు**

రోటరీ క్లబ్ సేవలు పలువురికి ఆదర్శనీయమని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంకే రవీంద్ర తెలిపారు. శనివారం స్థానిక రోటరీ క్లబ్బులోని సమావేశ మందిరంలో రొటరి క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత ప్రపంచాన్ని చూడడానికి కారణం రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ అన్నారు. అలాగే సేవా కార్యక్రమాల్లో ప్రపంచంలోనే నెంబర్ వన్ సంస్థగా ముందుందని, యిలాంటి రోటరీ క్లబ్బు ఆళ్లగడ్డ పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం గర్వకారణం అన్నారు. పట్టణంలో విన్నర్ విల్ క్లబ్, రోటరీ క్లబ్బు సంయుక్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి ఇన్నర్ విల్ క్లబ్బు సభ్యులందరినీ ఆయన ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అటు రోటరీ క్లబ్ ఇటు విన్నర్ సభ్యులు మరింత ముందుకు రావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ సొంత ఖర్చులతో అందజేసిన దుప్పట్లను రోటరీ క్లబ్ గవర్నర్ ఎంకే రవీంద్ర ఆయన సతీమణి ఎంకే వేద చేతుల మీదుగా పేదలకు అందజేశారు. అలాగే ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామంలో బస్టాప్ నందు పోలే పల్లె సత్యనారాయణ 10వేలు విలువచేసే రెండు రెండు సిమెంట్ బెంచీలు, అలాగే దేవిశెట్టి చంద్రుడు ఆయన భార్య కళ్యాణి జ్ఞాపకార్థం ఆళ్లగడ్డ పట్టణం యందు 10వేలు విలువచేసే రెండు సిమెంట్ బెంచీలను గవర్నర్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ గవర్నర్ దంపతులను ఆళ్లగడ్డ రోటరీలకు సభ్యులందరూ ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఎగువ దిగువ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని రోటరీ క్లబ్ గవర్నర్ ఎంకే రవీంద్ర దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి హరీష్ బాబు, రోటరీ క్లబ్ సెక్రటరీ బైసాని రవి ప్రకాష్, ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా రోటరీ ఆఫీసర్ టీఎంసీ వేణుగోపాల్, రామచంద్రారెడ్డి, దేవిశెట్టి చంద్రుడు, న్యాయవాది సుబ్బారెడ్డి, బాలిరెడ్డి, రవి, మల్లేశ్వర్ రెడ్డి, పేరూరు విజయ్ కుమార్, శబరిష్ సత్యం, రత్నరాజు, బద్రిశెట్టి సత్యనారాయణ ఎలిశెట్టి సురేష్ , మాటీవీ ప్రసాద్, ఇన్నర్ విల్ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు కవిత, బైసాని ఉమా, రమాదేవి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్గా మహమ్మద్ ఫారుక్ షుబ్లి

## హృదయపూర్వక అభినందనలు తెలిపిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 22**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియమితులైన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు మహమ్మద్ ఫారుఖ్ షుబ్లీ హృదయపూర్వక అభినందనలు. అల్ హమ్దులిల్లాహ్ అన్నయ్య, తమరు మైనారిటీలు మరియు ప్రజల సంక్షేమం కోసం సేవ కోసము మరిన్ని గొప్ప పదవులు అందుకోవాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి యన్ యమ్ డి ఫారుఖ్ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ మా అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదములు.

# కేంద్రం లేబర్ కోడ్‌ను ఉపసంహరించాలి

## ఒంగోలులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ఒంగోలు,

:కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించా లని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ సెంటర్లో నిరసన తెలిపారు. లేబర్ కోడ్ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎస్ డి హుస్సేన్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కార్మిక సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న వారి ఆందోళనను పరిగణలోకి తీసుకోకుండా నోట్గి÷ ఉత్తర్వులను ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాల క్రితం సాధించుకున్న 29 చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్లుగా చేశారు. దీని వలన కార్మికులు వేతనాలు కోల్పోవడం సౌకర్యాలు తగ్గిపోవడం లేబర్ ఆఫీస్ జోక్యం లేకపోవడం వంటి చర్యలు జరుగుతాయి అంతిమంగా కార్మికులు నష్టపోతారు. కాబట్టి వెంటనే లేబర్ కోడ్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే తిరుపతయ్య వెంకటేశ్వర్లు సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.




# రాజధాని రైతులకు పూర్తి న్యాయం

ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు

ఆరు నెలల్లో సమస్యల పరిష్కారం

ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు పూర్తి

కోర్టు కేసులు, వైకాపా తీరువల్ల కొంత ఆలస్యం

త్రిసభ్య కమిటీలో సమస్యలపై విస్తృతంగా చర్చ

రైతులకు మంత్రులు నారాయణ, పెమ్మసానిల హామీ

అమరావతి,

రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని పురపాకల శాఖ మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు.రాజధాని ప్రాంత రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. ఖచ్చితంగా ఆరు నెలల్లో రైతుల సమస్యలకు పరిష్కారం వస్తుందన్నారు. కోర్ట్ కేసులు.. ఇతర కారణాల వల్ల ఆలస్యం అయిందని చెప్పారు. ఒకరిద్దరు వాళ్ల స్వార్థం కోసం చెప్పే అంశాలను నమ్మవద్దని మంత్రి అన్నారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారుల తో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ఎ÷-లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశం అవుతుందని పెమ్మసాని అన్నారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ శనివారం భేటీ అయ్యిందన్నారు.అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు. సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరిబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరిబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు. గ్రామకంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వరికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తామన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు. 90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళు పోయాయన్నారు. దీంతో డిసెంబర్ 5 నుంచి సరిహద్దు రాళ్ళ సమస్య పరిష్కరిస్తామన్నారు. అపోహలు నమ్మొద్దని రైతులకు చెబుతున్నామని.. రెండు వారాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమవుతుందని తెలిపారు. సమస్యలన్నింటినీ ఆరు నెలలలోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్లలో సరిహద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రెండు వైపుల మాత్రమే సర్వే రాళ్లు వేయగలిగామన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సెట్ అయ్యాక మిగిలిన రెండు వైపులా సర్వే రాళ్లు వేస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రావాలని తెలిపారు. రాజధాని గ్రామాల్లో శ్మశానాలు లేవన్నారు. మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలో డీపీఆర్ రెడీ చేస్తామని.. డీపీఆర్ తయారు చేశాక గ్రామ సభలు పెట్టి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# పెళ్లి కాకముందే తల్లయిన యువతి

పుట్టిన బిడ్డను అమ్మేందుకు యత్నించి భంగపాటు

కరీంనగర్,

ఈ మధ్య కాలంలో శిశువు విక్రయాలు ఎక్కువయ్యాయి. అక్రమ సంబంధం ద్వారా పుట్టిన బిడ్డను అమ్మేసేందుకు ప్రయత్నిస్తుంటారు కొందరు మహిళలు. మరికొన్ని చోట్ల బిడ్డను పోషించే స్థోమత లేక అమ్మకానికి పెట్టేస్తున్నారు. ఇఓ మహిళ కూడా ఇలాంటి దారుణానికే పాల్పడింది. అప్పుడే పుట్టిన బిడ్డను విక్రయించేందుకు ప్రయత్నించి చివరకు ఊచలులెక్కబెడుతోంది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో యువతి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ యువతి ఓ వ్యక్తిని ప్రేమించింది. ప్రేమికుడి కారణంగా గర్భవతి అయిన యువతి.. మగబిడ్డకు జన్మనిచ్చింది. కానీ అతడు మోసం చేయడంతో బిడ్డను ఎలా పోషించాలో తెలియక దారుణ నిర్ణయిం తీసుకుంది. తనకు పుట్టిన బిడ్డను అమ్మకానికి పెట్టింది. ఏకంగా ఆరు లక్షలకు శిశువును విక్రయించేందుకు బేరం కుదిరింది. బిడ్డను విక్రయించేందుకు కొంతమంది మధ్యవర్తులుగా వ్యవహరించారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చాకినివానిపల్లెకి చెందిన రాయమల్లు, లత దంపతులకు శిశువు విక్రయానికి ఒప్పందం కుదిరింది. విషయం తెలిసిన బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన కరీంనగర్ టూ టౌన్ పోలీసులు.. శిశువు విక్రయాన్ని అడ్డుకున్నారు. శిశువును అమ్మేందుకు సహకరించిన 15 మందిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

ఒక్కరోజే పది గ్రాములపై 1800 పెరుగుదల

హైదరాబాద్,

బంగారం కొనాలనుకునే వారికి ధరలు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. తగ్గినట్టే తగ్గి భారీగా పెరుగుతున్నాయి. బంగారం ధరలుగతం పోల్చుకుంటే శనివారం భారీగా పెరిగాయి. ఒక్క రోజులోనే ఏకంగా పది గ్రాములపై 1800 రూపాయలు పెరిగింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,23,980 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం ధర 1,13,650 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 18 క్యారెట్ల ధర 92,900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,25,840 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల ధర 1,15,350 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 94,380 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. 100 గ్రాములపై 300, కేజీపై 3 వేల రూపాయలు పెరిగింది. నిన్న(శుక్రవారం) 100 గ్రాముల వెండి ధర 16,100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,61,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో 100 గ్రాముల వెండి ధర 16,400 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ ధర 1,64,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.

# తల్లీ కుమారుడి హత్యను ఛేదించిన పోలీసులు

భర్త సహోద్యోగే హంతకుడని గుర్తించిన యూఎస్ పోలీస్

ఎనిమిదన్నరేళ్ల క్రితం హత్యపై ఎట్టకేలకు హతంకుడి గుర్తింపు

న్యూజెర్సీ,

అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్‌లో ఎనిమిదిన్నరేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసును పోలీసులు ఛేదించారు . 2017లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన అధికారులు అసలు నిందితుణ్ని పట్టుకున్నారు. నిందితుడికి చెందిన ల్యాప్‌టాపే అతణ్ని పట్టించడంలో కీలక ఆధారంగా పనిచేసింది. ఈ కేసులో భర్త స్నేహితుడే హంతకుడని గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హనుమంతరావు నర్రా అనే వ్యక్తి.. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్ ప్రాంతంలో నివాసముండేవాడు. ఈయనకు భార్య శశికళ నర్రా(40), కుమారుడు అనీశ్ సాయి నర్రా(7) ఉండేవారు. 2017 మార్చి 23న హనుమంతరావు విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి.. వారి అపా÷-టం÷-మెంట్‌లో భార్య సహా కొడుకు రక్తపు మడుగులో విగతజీవులుగా పడి ఉండటం చూసి షాక్ అయ్యాడు. తల్లీకొడుకులు ఇద్దరిపై కత్తితో దారుణమైన కత్తిపోట్లు ఉండటాన్ని గమనించి.. వెంటనే పోలీసులు సమాచారమిచ్చాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. తొలుత భర్త హనుమంతరావుపై అనుమానం వ్యక్తంచేశారు. దీనికి తోడు.. అతడికి కేరళకు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధాలున్నాయని, అతడే భార్యాబిడ్డల హత్యకు కారణమని మృతురాలి బంధువులు ఆరోపించడంతో అతడిపై విచారణ చేపట్టారు. అయితే.. ఘటనా స్థలంలో లభించిన డీఎన్‌ఏ నమూనాలు అతడితో సరిపోలకపోవడంతో వదిలేశారు. చివరకు ఆ నమూనాలు హమీద్‌వేనని ఫోరెన్సిక్ నిపుణులు వెల్లడించారు. నిందితుడు నజీర్ అహ్మద్‌కు హనుమంతరావుకు సహోద్యోగి. హమీద్ సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో నివసించేవాడు. హనుమంతరావు, హమీద్‌ల మధ్య విభేదాలున్నట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ దిశగా విచారణ చేపట్టారు. అయితే.. హత్య జరిగిన సుమారు 6 నెలలకే హమీద్ భారత్‌కు తిరిగి వెళ్లినట్టు తెలుసుకున్నారు. దీంతో భారత్‌లోని సంబంధిత అధికారుల ద్వారా సంప్రదింపులు జరిపి హమీద్ డీఎన్‌ఏ నమూనా కావాలని పలుమార్లు కోరారు. అయితే నిందితుడు వాటిని పట్టించుకోకుండా మొహం చాటేశాడు. దీంతో అక్కడి అధికారులు.. న్యాయస్థానం సహకారంతో అతడు పనిచేసే కాగ్నిజెంట్ సంస్థతో మాట్లాడి ఇండియాలో అతడు వినియోగించిన ల్యాప్‌టాప్‌ను తెప్పించుకున్నారు. దానిపై అతడి డీఎన్‌ఏ నమూనాలు సేకరించి, ఘటనా స్థలంలోని డీఎన్‌ఏ నమూనాలతో పోల్చిచూశారు. అతడి నమూనాలు సరిపోలడంతో గుట్టు రట్టయింది. దీంతో హమీద్‌ను నిందితుడిగా పేర్కొంటున్నారు అమెరికన్ పోలీసులు. నిందితుడు హమీద్‌ను తమకు అప్పగించాలని భారత విదేశాంగ శాఖను కోరారు. ఈ దారుణమైన హత్యల వెనకున్న అసలు ఉద్దేశం ఏంటనే విషయమై ఇంకా స్పష్టత రాకపోయినా.. హనుమంతరావుకు, హమీద్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత కక్ష్యలే హత్యకు ప్రేరేపించినట్టు తెలుస్తోంది.

# విరాళరూపంలో 415 కోట్లు వసూలు

అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు

కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్దిక్

విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ

న్యూఢిల్లీ, అల్ ఫలాహ్ గ్రూపు ఛైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్దిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. ఫోర్జరీ, మోసం పేరిట ఇవి నమోదయ్యాయి. మరోవైపు.. విశ్వవిద్యాలయానికి న్యాక్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో గుర్తింపు గురించి తప్పుడు సమాచారం ప్రచురించినందుకు గానూ ఇవి జారీ చేసినట్లు తెలిపింది.

# ఇస్లాంలో బలిదానాన్ని తావులేదు

ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే

ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఓవైసీ

హైదరాబాద్,

ఎర్రకోటవద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఆత్మాహుతి దాడి గురించి ఉమర్ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు దేశ రాజధాని సమీపంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, ఢిల్లీ పేలుడుతో ముడిపడి ఉన్న ఉగ్రవాద మాడ్యూల్‌పై ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. 'గత ఆరు నెలల్లో స్థానిక కశ్మీరీలు ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని ఆపరేషన్ సిందూర్, మహదేవ్ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలిపారు. మరి ఈ గ్రూపు ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ ఆయన నిలదీశారు. ప్రస్తుతం ఒవైసీ ట్వీట్ వైరల్ అవుతోంది. కశ్మీర్‌కు చెందిన కొందరు వైద్యుల మాటున ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్న సమయంలోనే ఈ నెల 10వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ వద్ద కారులో పేలుడు చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 15 మంది మరణించారు. ఇక ఈ పేలుడుకు పాల్పడింది ఓ వైద్యుడిగా అధికారులు గుర్తించారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ వైద్యుడు ఉమర్ నబీగా గుర్తించారు. ఈ మేరకు అతడితో సంబంధం ఉన్న వ్యక్తులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విచారణలో ఉమర్ ఓ కరుడుగట్టిన ఉగ్రవాది అని తేలింది. ఉగ్ర దాడుల గురించి అతడు ఉద్వేగభరితంగా మాట్లాడేవాడని సన్నిహితులు తెలిపారు.

# మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన

కేబుల్ పనికోసం వచ్చినట్లుగా గుర్తింపు

ఆరా తీసిన స్థానిక పోలీసులు

ఏలూరు,

ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా.. వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వాళ్లు ఎవరనే కోణంలో పోలీసులు.. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. వంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

# నాగార్జున సాగర్ కుడికాలువకు గండి

అధికారులను అప్రమత్తం చేసన మంత్రులు

యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు

అమరావతి,

నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చుతున్నారు. ఆందోళన వద్దని గ్రామస్తులకు సూచిస్తున్నారు. మధ్యాహ్నం కల్లా గండి పూడ్చి వేత పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అధికారులు అప్రమత్తమై నష్టాన్ని గణనీయంగా తగ్గించారని పేర్కొన్నారు. గండిని పూడ్చేయటంతో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇకపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గురువారం అర్ధరాత్రి గండిపడింది. ఎస్కేప్ ఛానల్ వద్ద కట్టకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం పెరిగింది.

# 2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం





**తొలి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఘన విజయం**

**ఆసీస్‌ను ఊచకోత కోసిన ట్రావిస్ హెడ్**

**10 వికెట్లతో సత్తా చాటిన మిచెల్ స్టార్క్**

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో 28.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని కైవసం చేసుకుంది.రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై టీ20 తరహా బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. 69 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదనుకున్న మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(49 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు. ఈ విజయంతో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 29 నుంచి కాన్‌బెర్రా వేదికగా ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్(61 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఓలీ పోప్(58 బంతుల్లో 4 ఫోర్లతో 46), జెమీ స్మిత్(22 బంతుల్లో 6 ఫోర్లతో 33) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(7/58) ఏడు వికెట్లతో నిప్పులు చెరిగాడు. బ్రెండన్ డొగ్గెట్(2/27) రెండు వికెట్లు తీయగా.. కామెరూన్ గ్రీన్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది. అలెక్స్ క్యారీ(26), కామెరూన్ గ్రీన్(24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ట్రావిస్ హెడ్(21) విఫలమయ్యాడు. బెన్ స్టోక్స్(5/23) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ (3/45) మూడు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్(2/11)కు రెండు వికెట్లు దక్కాయి.ఇక 40 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 164 పరుగులకు ఆలౌటైంది. గస్ అట్కిన్సన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37), ఓలీ పోప్(57 బంతుల్లో 2 ఫోర్లతో 33) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/55)తో పాటు స్కాట్ బోలాండ్(4/33) నాలుగు వికెట్లు పడగొట్టాడు.బ్రెండన్ డొగ్గెట్(3/51) మూడు వికెట్లు తీసాడు. దాంతో ఆసీస్ ముందు 205 పరుగుల లక్ష్యం నమోదైంది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించడం ఆసీస్‌కు కష్టమవుతుందని అంతా అనుకున్నారు. కానీ ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి టీ20 బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ట్రావిస్ హెడ్ ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసి కేవలం 21 పరుగులే చేశాడు. కానీ, చివరి ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ చేసే అవకాశం రావడంతో, దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. హెడ్ మొదటి నుంచే వేగంగా పరుగులు చేశాడు, పెర్త్ పిచ్‌పై కష్టంగా కనిపించిన 205 పరుగుల టార్గెట్‌ను సులభతరం చేశాడు. కేవలం 36 బంతుల్లోనే హెడ్ తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది యాషెస్ చరిత్రలో మూడవ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డ్. ఆ తర్వాత కూడా హెడ్ ఆగకుండా కేవలం 69 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ వేగంతో ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన వారి జాబితాలో హెడ్ సంయుక్తంగా మూడో స్థానానికి చేరుకున్నాడు. అలాగే, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది ఐదవ వేగవంతమైన సెంచరీ రికార్డు.ట్రావిస్ హెడ్ చేసిన ఈ సెంచరీ యాషెస్ సిరీస్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. యాషెస్ సిరీస్ చరిత్రలో ఇది రెండవ అత్యంత వేగవంతమైన సెంచరీ. హెడ్ తన 69 బంతుల సెంచరీతో గిల్‌బర్ట్ జెస్సోప్ రికార్డును బద్దలు కొట్టాడు. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ కొట్టాడు. యాషెస్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు మాత్రం ఆడం గిల్‌క్రిస్ట్ పేరిట ఉంది. అతను 2006-07 యాషెస్‌లో కేవలం 57 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.



# హల్దీ వేడుకలో స్మృతి మంధాన డ్యాన్స్

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్, డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన పెళ్లి సందడి మొదలైంది. రేపు (నవంబర్ 23) మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్‌ను పెళ్లి చేసుకోబోతున్న స్మృతి మంధాన, తాజాగా జరిగిన తన హల్దీ వేడుకతో అభిమానులను ఆకట్టుకుంది. ఈ వేడుకలో మంధాన తన భారతీయ టీమ్ మేట్స్‌తో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేసింది. అంతా పసుపు రంగు దుస్తుల్లో మెరిసిపోతూ ఆ వేడుకకు ప్రత్యేక కళ తీసుకొచ్చారు. మంధాన హల్దీ వేడుక డ్యాన్స్ ఫ్లోర్‌పై ఏకంగా ఏడుగురు భారత క్రికెట్ స్టార్లు సందడి చేశారు. షఫాలీ వర్మ, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, శివాలి షిండే, రాధా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్ వంటి ఆటగాళ్లు అందరూ పసుపు దుస్తుల్లో వచ్చి హల్దీ థీమ్‌కు మ్యాచ్ అయ్యారు. అందరూ కలిసి ఉత్సాహంగా పెళ్లి పాటలకు డ్యాన్స్ చేస్తూ, మంధాన పెళ్లి వేడుకను పండుగలా మార్చేశారు. ఈ స్నేహం, టీమ్ స్పిరిట్ చూడముచ్చటగా ఉంది. వరల్డ్ కప్ విన్నర్ షఫాలీ వర్మ, ఈ డ్యాన్స్ వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ దానికి లడ్కీ వాలే(వధువు తరపువారు) అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ వేడుక కేవలం పసుపు వేడుక మాత్రమే కాదు, ఇదొక చిన్న క్రికెట్ రీయూనియన్ లా మారింది. ఇటీవల మహిళల వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యులుషఫాలీ, రాధా, రిచా, రేణుక, జెమీమా అందరూ కలిసి మంధాన పెళ్లి వేడుకలో పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో స్మృతి మంధాన సహచర క్రీడాకారిణి అయిన శివాలి షిండే కూడా ఈ సెలబ్రేషన్‌లో భాగమైంది. చాలా రోజుల తర్వాత పబ్లిక్‌గా కనిపించిన శ్రేయాంక పాటిల్ కూడా ఈ వేడుకలో పాల్గొనడం అభిమానులను ఆకట్టుకుంది.స్మృతి మంధాన గురువారం రోజు తన టీమ్ మేట్స్‌తో కలిసి బాలీవుడ్ పాట సంఝో హెూ హీ గయాకు డ్యాన్స్ చేస్తూ సరదాగా తన ఎంగేజ్‌మెంట్‌ను కన్ఫర్మ్ చేసింది. శుక్రవారం రోజు పలాష్ ముచ్చల్ ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో భారత్ వరల్డ్ కప్ గెలిచిన ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం పిచ్‌పై మంధాన కళ్లకు గంతలు కట్టి తీసుకొచ్చి, మోకాలిపై కూర్చుని ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేశాడు. ఆమె యస్ చెప్పింది అంటూ పలాష్ ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు.కాగా స్మృతి మంధాన ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో అద్భుతంగా ఆడింది. ఆమె 9 ఇన్నింగ్స్‌లలో 434 పరుగులు చేసి, ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్‌లో కూడా 45 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, భారత్ టైటిల్ గెలవడంలో ముఖ్యపాత్ర పోషించింది.



# ఎలైట్ లిస్ట్‌లో రిషభ్ పంత్



గువాహటి వేదికగా భారత్- సౌతాఫ్రికా మధ్య రెండో టెస్టు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ టెస్టుకు దూరం కావడం వల్ల, రిషభ్ పంత్ పగ్గాలు అందుకున్నాడు. ఈ క్రమంలో పంత్ అరుదైన ఘనత సాధించాడు. భారత్‌కు టెస్టుల్లో సారథ్యం వహించిన 38వ కెప్టెన్‌గా నిలిచాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా ఎంపిక అవ్వడంపై పంత్ మాట్లాడాడు. ఇది తనకు ఓ గౌరవం అని చెప్పాడు. 'కెప్టెన్‌గా ఒకే టెస్టుకు సారథ్యం వహించడం బాగా అనిపించదు. కానీ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు బీసీసీఐకి కృతజ్ఞతలు. ఏ పరిస్థితుల్లో అయినా సరే జట్టును నడిపించడం గర్వకారణమే. కొన్నిసార్లు సంప్రదాయబద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం బాగుంటుంది. మరికొన్నిసార్లు కొత్తగా ట్రై చేస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు. కానీ ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయడం తెలిసి ఉండాలి. ఆటను ఆస్వాదిస్తూ జట్టు కోసం నేను చేయాల్సింది వంద శాతం చేస్తా' అని పంత్ మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పేర్కొన్నాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పంత్ అరుదైన రికార్డు సాధించాడు. టెస్టుల్లో భారత్ జట్టుకు సారథ్యం వహించిన రెండో వికెట్ కీపర్, బ్యాటర్‌గా నిలిచాడు. పంత్ కంటే ముందు మహేంద్రసింగ్ ధోనీ మాత్రమే (వికెట్ కీపర్, బ్యాటర్) టీమ్ఇండియాను టెస్టుల్లో నడిపించాడు. 100ఏళ్ల చరిత్ర ఉన్న భారత టెస్టు జట్టుకు ఈ ఇద్దరు వికెట్ కీపర్లే కెప్టెన్సీ వహించిన ఘనత అందుకున్నారు.టెస్టుల్లో అత్యధిక ప్లేయర్లు కెప్టెన్‌గా ఉన్న నాలుగో జట్టుగా భారత్ కొనసాగుతోంది. 1928లో భారత్ ఆడిన తొలి టెస్టు నుంచి ఇప్పటిదాకా జట్టుకు 38 మంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు.

# ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం

**• ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్: జితేష్ శర్మ**



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టీ20 టోర్నీలో టీమిండియా పోరాటం ముగిసింది. శుక్రవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్లో జితేష్ శర్మ సారథ్యంలోని భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆద్యాంతం హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్.. ఆఖరికి బంగ్లాదేశ్ వశమైంది. అయితే సెమీఫైనల్లో తమ జట్టు ఓటమికి పూర్తి బాధ్యత తనదేనని కెప్టెన్ జితేష్ శర్మ తెలిపాడు. తానే మ్యాచ్‌ను ముగించాల్సిందని అభిప్రాయపడ్డాడు. తన బ్యాటింగ్ వైఫల్యంతో పాటు తప్పుడు నిర్ణయాల కారణంగానే భారత్-ఏ ఫైనల్ చేరలేకపోయిందని అంగీకరించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులు చేసింది. అనంతరం భారత్ కూడా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులే చేసింది. దాంతో సూపర్ ఓవర్ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే సూపర్ ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్, చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీని బ్యాటింగ్ పంపించకుండా జితేష్ శర్మ, రమణ్‌దీప్ సింగ్, అషుతోష్ శర్మలు బరిలోకి దిగారు.సూపర్ ఓవర్‌లో వరుసగా రెండు బంతుల్లో జితేష్ శర్మ, అషుతోష్ శర్మలు ఔటవ్వడంతో భారత్-ఏ ఒక్క పరుగు చేయకుండానే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం సూపర్ ఓవర్‌లో రెండు వికెట్లు కోల్పోతే ఆలౌటైనట్లు. అనంతరం బంగ్లాదేశ్.. తొలి బంతికే వికెట్ కోల్పోగా.. రెండో బంతిని సుయాష్ శర్మ వైడ్ వేయడంతో విజయం లాంఛనమైంది. ఈ టోర్నీలో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్యలను సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ ఇద్దర్నీ ఆడించి ఉంటే భారత్ గెలిచేదనే అభిప్రాయం వ్యక్తమైంది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన జితేష్ శర్మ.. వైభవ్ సూర్యవంశీని సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించాడు. ఈ ఓటమికి తనదే పూర్తి బాధ్యత అని కూడా చెప్పాడు. 'మా జట్టులో వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య పవర్ ప్లే ఆడటంలో మాస్టర్లు. డెత్ ఓవర్లలో నాతో పాటు అషుతోష్ శర్మ, రమణ్‌దీప్‌లు భారీ షాట్లు ఆడగలరు. ఈ క్రమంలోనే సూపర్ ఓవర్ లైనప్‌ను జట్టుగా నిర్ణయించాం. కానీ ఎవర్నీ ఆడించాలనే తుది నిర్ణయం మాత్రం నేను తీసుకున్నా. ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్. ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం. ఈ ఓటమికి పూర్తి బాధ్యత నాదే. జట్టులో సీనియర్ ఆటగాడిగా నేను ఈ మ్యాచ్‌ను ముగించాల్సింది. ఈ టోర్నీలో ఎన్నో విషయాలను నేర్చుకున్నాం. ఈ కుర్రాళ్లు ఏదో ఒక రోజు భారత్‌కు ప్రపంచకప్ అందిస్తారు. ప్రతిభ విషయంలో మా కుర్రాళ్లు ఆకాశాన్ని తాకుతున్నారు.

# ట్రావిస్ హెడ్ మా ఆశలను చిదిమేశాడు



**• ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వెల్లడి**

ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ విధ్వంసకర బ్యాటింగ్‌తోనే యాషెస్ సిరీస్‌లో శుభారంభం అందుకోలేకపోయామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ మ్యాచ్ పూర్తిగా తమ నియంత్రణలో ఉందని భావించామని, కానీ ట్రావిస్ హెడ్ తనదైన బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను లాగేసుకున్నాడని చెప్పాడు.పెర్త్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలర్లు ఆధిపత్యం చెలాయించడంతో రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదని భావించిన మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. ట్రావిస్ హెడ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ పరాజయంతో షాక్‌కు గురయ్యాను. ట్రావిస్ హెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. దూకుడుగా ఆడాడు. ఇది ఓ గొప్ప ఇన్నింగ్స్. ఆసీస్ ఆటగాళ్లు చాలా ధైర్యంగా ఆడి.. మ్యాచ్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. క్రీజులో సెట్ అయితే భారీ ఇన్నింగ్స్ ఆడేందుకు ప్రయత్నించాలి. ట్రావిస్ హెడ్ తన విధ్వంసంతో మా ఆశలను చిదిమేశాడు. ఈ పిచ్‌పై రిస్క్ తీసుకొని ఆడినవారికే ఆశించిన ఫలితం దక్కింది. ముఖ్యంగా బౌలర్లపై ఒత్తిడి తెచ్చినవారే పరుగులు చేయగలిగారు.ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసేందుకు మేం మూడు, నాలుగు ప్రణాళికలను ప్రయత్నించాం.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com